లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక


లక్ష్యం
విలేఖరులు కావలెను
లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని 14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి: 1 సంచిక: 364 శుక్రవారం 27-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ప్రతీ ఎకరాకు నీటితో
# తెలుగుతల్లికి జలహారతి

- రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్
- మే 15 కే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- నీటి భద్రతపై దీర్ఘకాలిక విజన్ కూటమి ప్రభుత్వానిది
- వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి గత పాలకుల క్రెడిట్ చోరీ
- సాగునీటి రంగంపై చర్చ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 26: లక్ష్యం న్యూస్:**
రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తామని శాసనసభలో వెల్లడించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా పదిసూత్రాలను రూపొందించుకుని నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా నీటి భద్రత అత్యంత కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు. ప్రకృతిని, నదులు, నీటి వనరులను ఆరాధించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో గోదావరి నదికి అఖండ హారతిని, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇచ్చి జలాలను అత్యంత విలువైన వనరులుగా భావించి బాధ్యతగా వ్యవహరిస్తున్నామని సీఎం అన్నారు. ప్రతీ ఏటా గోదావరి నది నుంచి సగటున 3 వేల టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని అన్నారు. అందుకే రాష్ట్రంలోని వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలోని నదులను అనుసంధానిస్తే నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోనూ గంగా- కావేరి నదుల అనుసంధానం జరగాలన్నది తన బలమైన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గతంలో వాజ్ పేయి ప్రభుత్వంలో గంగా- కావేరీ నదుల అనుసంధాన సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయన్నారు. అందుకే రాష్ట్రంలో నదులు అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

### ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే

2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల వ్యయం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గడచిన 20 నెలల్లో రూ.20 వేల కోట్లను ఈ రంగానికి వెచ్చించినట్టు తెలిపారు. 738 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువను విస్తరించి కుప్పంలో పరమసముద్రం చెరువు వరకూ నీటిని తీసుకెళ్లామని అన్నారు. మడకశిర వరకూ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల న్నీ టీడీపీ, కూటమి హయాంలో నిర్మించినవేనని సీఎం స్పష్టం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నామని అన్నారు. ఆనాడు రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టింది ఎన్టీఆర్ అని సీఎం స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని.. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ పూర్తి చేసి మార్కాపురం, ప్రకాశం జిల్లా సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 30 ఏళ్లకు ముందు ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని.. ఇప్పుడు ఈ ఏడాది జూలైలోనే మొదటి దశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.2500 కోట్ల మేర వ్యయం చేయాల్సి ఉందని .. బుధవారమే రూ.456 కోట్ల వ్యయంతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో నీళ్లు పోశారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపైనా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని సీఎం ఆక్షేపించారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి.. డయాఫ్రాం వాల్ ను గోదాట్లో కలిపేశారని సీఎం వ్యాఖ్యానించారు. మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టించి పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని ఎగువ భూములకు నీరందేలా చర్యలు చేపడతామన్నారు.

### ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు

రాష్ట్రంలోని అన్ని చిన్నా పెద్ద రిజర్వాయర్లలో 1312 టీఎంసీల మేర నిల్వ చేసుకునే అవకాశం ఉందని ప్రస్తుతం 793 టీఎంసీల మేర నీటితో రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయని సీఎం అన్నారు. అందుకే పంట సీజన్ ను ముందుకు జరిపేలా మే 15 నాటికే నారుమళ్లకు నీరు ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా రైతులను చైతన్యవంతులను చేయాలని స్పష్టం చేశారు. 16 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ తో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉందని ముఖ్యమంత్రి వివరించారు. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ వివిధ కార్యక్రమాలను రైతులతో కూడిన నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పెంపునకు కూడా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున 7.3 మీటర్ల లోతున భూగర్భజలాలు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జల సంరక్షణా చర్యల కారణంగా సగటున 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయన్నారు. తద్వారా చాలా ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా విద్యుత్ వినియోగం కూడా తగ్గిందని.. రూ 91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యిందని వివరించారు. నదులు పారే చివరి రాష్ట్రంగా ఏపీకి ఉండే నీటి భద్రత మరే రాష్ట్రానికీ లేదన్నారు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని.. తిరుమలలో 89 శాతం మేర పచ్చదనం ఉందన్నారు.

## సీమ ఎత్తిపోతల దుష్ప్రచారంపై శివమెత్తిన మంత్రి నిమ్మల.

- ఆధారాలు, తేదీలతో సమగ్ర వివరణ.
- ఎదురు ప్రశ్నలతో వైసిపి సభ్యులకు ధీటైన కౌంటర్.
- శాసన మండలిలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

**అమరావతి-శాసనమండలి.లక్ష్యం న్యూస్:**
రాయలసీమ ఎత్తిపోతల పథకం మధ్యలో ఆగిపోవడానికి ముమ్మాటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే కారణమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. ఈ ఎత్తిపోతల పథకం వెనుకున్న ఆంతర్యాన్ని ఎండగట్టారు. తేదీలు, జీవో నెంబర్లు, ఎన్జీటీ ఉత్తర్వులు సహా చూపించి నిజాలు నిగ్గుతేల్చారు. గురువారం శాసనమండలిలో వైకాపా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి రామానాయుడు సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. సీమ ఎత్తిపోతల పథకాన్ని నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి సీమ ప్రజల కోసం కాకుండా స్వీయ ప్రయోజనాల కోసం రూపకల్పన చేసి, అవసరమైన అనుమతులు లేకుండా వడివడిగా ప్రారంభించారన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరుచెప్పి గుంతలు, మట్టి వంటి పనులు చేసి, 5ఏళ్ళలో ఒక్క చుక్క నీరు కూడా తీసుకురాలేదు. గాలేరు-నగరికి హంద్రీనీవా లింక్ పేరు చెప్పి, పైపులు తెచ్చి ప్రాజెక్టు సైట్ లో పెట్టారు, తరువాత మట్టి పనులు చేసి 900 కోట్ల రూపాయలు బిల్లులు చేసుకున్నారు. ఇక్కడ కూడా ఒక్కచుక్కనీరు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ఆవులపల్లి, బుదివేడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల పేరు చెప్పి మట్టి పనులు చేశారు. ఈ పనులకు పర్యావరణ అనుమతులు లేకపోవడంతో 100 కోట్ల జరిమానా విధించింది. ఇలా కేవలం జేబులు నింపుకోవడానికే చేసిన పనులు తప్ప, రాయలసీమ పై ప్రేమతో కాదని, తేల్చి చెప్పారు. రాయలసీమ కి ద్రోహం చేసింది ఎవరో ప్రజలే తేల్చి చెబుతున్నారని అన్నారు మంత్రి నిమ్మల. పోతిరెడ్డిపాడు నుండి ఈఏడాది 203 టిఎంసిల నీటిని తీసుకుని రాయలసీమ కు తరలించాం. రాయలసీమకు ఎంతో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదంలో ఉంటే, కడప జిల్లాకు, పులివెందులకు నీళ్ళు రావని తెలిసినా కూడా మరమ్మత్తులకు 60 కోట్ల నిధులు కావాలని అధికారులు కోరినా గత ముఖ్యమంత్రి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద చల్లాలని అనుకోవటం మీ అవివేకమని ఖండించారు.

## మార్చి 4వ తేదీన శాసన మండలిలో తిరుపతి లడ్డుపై లఘు చర్చకు సిద్ధం:ఆర్ధికమంత్రి

**అమరావతి,26 ఫిబ్రవరి:లక్ష్యం న్యూస్:**
రాష్ట్ర శాసన మండలిలో మార్చి 4వతేది బుధవారం తిరుపతి లడ్డు అంశంపై లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ వెల్లడించారు.గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఏసి సమావేశంలో నిర్ణయం తీసుకున్న ప్రకారం శాసన మండలిలో తిరుపతి లడ్డుపై చర్చించుందకు ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పష్టం చేశారు.శుక్రవారం వ్యవసాయ శాఖపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.శాసన మండలిలో తిరుపతి లడ్డు అంశంపై రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి స్టేట్మెంట్ ఇచ్చే ప్రయత్నం చేస్తే చదవడానికి వీలు లేదు ముందుగా వైసిపి సభ్యులు మాట్లాడాలని అడ్డుతగలడం సరికాదని పేర్కొన్నారు.సాధారణంగా బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చర్చకు నిర్ణయం తీసుకున్న తర్వాత సంబంధిత మంత్రి సభలో స్టేట్మెంట్ చదవడం జరుగుతుందని అయితే సభ్యులు ముందుగా మాట్లాడాలని డిమాండ్ సాంప్రదాయం కాదని ఖండించారు.కేవలం వైసిపి సభ్యులు సభకు రావాలి,అల్లరి చేయాలి,బట్ట కాల్చి మొఖాన వేయాలని ధోరణితో సభకు వచ్చి వాక్ అవుట్ చేసి పోతున్నారన్నారు.వైసిపి వాక్ అవుట్ అవుట్ పార్టీగా మారిపోయిందని మంత్రి పయ్యావుల ఎద్దేవా చేశారు. ఎందుకంటే వాస్తవాలు కళ్ళ ముందు కొస్తే వైసిపి సభ్యులు తట్టుకోలేరు కనుక ఆవిధంగా అడ్డుపడుతున్నారని మంత్రి కేశవ్ పేర్కొన్నారు.వాళ్ళకి చర్చ మీద అసలు ఇంట్రెస్ట్ లేదు అనడానికి గురువారం జరిగిన సంఘటన నిదర్శనమని చెప్పారు.వాస్తవంగా చెప్పాలంటే చర్చ కావాలని సభకు నోటీస్ కూడా ఇవ్వలేదు అయినా ప్రభుత్వం ముందుకు వచ్చి దాని మీద చర్చకు పెట్టిందని తెలిపారు.వారు కోరిన



ప్రకారం శాంతిభద్రతలు,ఇరిగేషన్ పై చర్చ కావాలన్నారు చర్చ పెట్టామని చెప్పారు.శాసన సభలో మాకు ప్రతిపక్షం లేదు అయినా బిఎసిలో ఉన్న పార్టీలన్నీ ఏ అంశాలు చర్చకు రావాలి కోరినప్పుడు తెలుగుదేశం పార్టీ తరపున ఇతర పార్టీల తరపున కూడా ఈ లడ్డు అంశం మీద వాస్తవాలని ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు దూలిపాల నరేంద్ర కుమార్ శాసన సభ నిబంధనలు ప్రకారము షార్ట్ డిస్కషన్ కి స్వల్పకాలిక చర్చకు అనుమతి ఇవ్వండని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ కు లేఖ ఇచ్చారని తెలిపారు.నిబంధనలు సాంప్రదాయాల ప్రకారం తిరుపతి లడ్డుపై చర్చకు వైఎస్ఆర్సిపి కనీసం నోటీస్ కూడా ఇవ్వలేదన్నారు.శాసనసభ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం చర్చకు నోటీసు ఇవ్వడం అనేది సాంప్రదాయని మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు.ప్రభుత్వం తరపున చర్చకు ముందుకు వచ్చి స్టేట్మెంట్ ఇవ్వడం అనేది బాధ్యతాయుతమైన చర్యని దీనిని సంతోషించాల్సింది పోయి అడ్డుకోవడం సరికాదని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.



## హోలీకి ప్రత్యేక రైళ్లు..

లక్ష్యం న్యూస్:హోలీ పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది. ఈనెల 25 నుంచి మార్చి 18 వరకు వివిధ జోన్‌లలో 1,244 ప్రత్యేక ట్రిప్పులు నడపాలని నిర్ణయించింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 16 ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. 40 ట్రిప్పులతో రైల్వే ప్రణాళిక సిద్ధం చేసింది. చర్లపల్లి, తిరుపతి, సికింద్రాబాద్, చంద్రపూర్ నుంచి ఉత్తర, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు ఈ సర్వీసులు నడవనున్నాయి

## చొరబాటుదారుల్ని భారతదేశం నుంచి
# తొలగిస్తాం..

**బీహార్ నుంచి**
చొరబాటుదారుల నుంచి విముక్తి అంటే కేవలం ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించడమే కాదని.. భారత నేల నుంచి ప్రతి ఒక్క చొరబాటుదారుడిని తొలగించే కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్రం నిశ్చయించుకుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యనించ్చారు.బీహార్‌లోనే సీమాంచల్ ప్రాంతంలో మంత్రి అమిత్ షా పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరలో సీమాంచల్ నుంచే చొరబాటుదారులను ఏరివేస్తామని అన్నారు."ఈ రోజు భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. వీర్ సావర్కర్ స్వాతంత్ర్య పోరాటంలో అసమాన యోధుడు మాత్రమే కాదు. అపారమైన శక్తిని ప్రదర్శించిన నిర్భయ దేశభక్తుడు కూడా. తన సాహిత్యం ద్వారా దేశవ్యాప్తంగా దేశభక్తిని రగిలించారు. ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే నాయకుడుడ అంటరానితనాన్ని నిర్మూలించినా, భాషల శుద్ధి చేసినా,



స్వచ్ఛమైన జాతీయవాద దృక్పథమైనా.. వీర్ సావర్కరే వీటన్నింటికీ అపారమైన కృషి చేశారు. తన మరణం వరకు అలాగే కొనసాగారు. ఈ రోజు మొత్తం దేశం తరపున మన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్‌కు నా హృదయపూర్వక నివాళులు అర్పించాలనుకుంటున్నాను." అని అమిత్ షా పేర్కొన్నారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ ప్రపంచ రికార్డు..
## 10 కోట్ల ఫాలోవర్లు

- ఈ ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా రికార్డు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే రెట్టింపు సంఖ్యలో ఫాలోవర్లు
- దేశీయ నేతల్లోనూ అగ్రస్థానంలో కొనసాగుతున్న మోదీ
- ప్రపంచ నేతల ఆమోద రేటింగుల్లోనూ మోదీకే అగ్రస్థానం

**న్యూ ఢిల్లీ నుంచి** :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. 100 మిలియన్ల (10 కోట్లు) ఫాలోవర్ల మైలురాయిని దాటిన తొలి ప్రపంచ నేతగా ఆయన చరిత్రకెక్కారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన మోదీ, దశాబ్ద కాలంలో ఈ అరుదైన ఘనతను సాధించడం విశేషం.ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాధినేతలతో పోలిస్తే ప్రధాని మోదీ ఫాలోవర్ల సంఖ్య అత్యధికంగా ఉంది. రెండో స్థానంలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (43.2 మిలియన్లు) కంటే మోదీకి రెట్టింపునకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. అంతేకాకుండా, తర్వాతి ఐదుగురు ప్రపంచ నేతల ఫాలోవర్ల సంఖ్యను కలిపినా కూడా మోదీ సంఖ్యను అందుకోలేకపోవడం గమనార్హం. ఈ జాబితాలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.దేశీయంగా కూడా ఇతర రాజకీయ నాయకుల కంటే మోదీ చాలా ముందంజలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సుమారు 16.1 మిలియన్ల ఫాలోవర్లతో రెండో స్థానంలో ఉండగా, కాంగ్రెస్ నేత



రాహుల్ గాంధీ 12.6 మిలియన్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోనూ మోదీకి భారీ ఫాలోయింగ్ ఉంది. ఎక్స్ (ట్విట్టర్)లో ఆయనకు 106.2 మిలియన్ల మంది, ఫేస్‌బుక్‌లో 54 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.సోషల్ మీడియాలోనే కాకుండా, ప్రపంచ నేతల ఆమోద రేటింగుల్లోనూ మోదీ అగ్రస్థానంలో నిలుస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభంలో అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన సర్వేలో మోదీ 67 శాతం అప్రూవల్ రేటింగ్‌తో మొదటి స్థానంలో నిలిచారు. ఇదే సర్వేలో ట్రంప్ 40 శాతం రేటింగ్‌తో 11వ స్థానంలో ఉన్నారు

# చేనేత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**అమరావతి:26 ఫిబ్రవరిలక్ష్యం న్యూస్::**రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు చేనేత ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఏర్పాటు చేస్తోందన్నారు.ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను మంత్రి కొలుసు పార్థసారథి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తులను, వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల స్పందనతో అమ్మకాల గురించి ఆరా తీశారు. నేతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతున్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు విడతలవారీగా బకాయిలు సైతం విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నారని మంత్ర కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు.

# సంపాదకీయం

## ఓటింగ్ కు ..

భారత ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. అయితే వలసలు, అనారోగ్యం లేదా ఇతర అనివార్య కారణాల వల్ల లక్షలాది మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా బిహార్ రాష్ట్ర ఎన్నికల సంఘం 'కృత్రిమ మేధ' 'బ్లాక్‌చెయిన్' సాంకేతికతలతో కూడిన ఇ-ఓటింగ్ విధానాన్ని తెరపైకి తెచ్చింది. 2026లో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో ఈ విధానాన్ని ప్రదర్శించి దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది.ఇందుకోసం ఢిల్లీ భారత మండపంలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల జాతీయ రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. ఇది 27 ఏళ్ల తర్వాత కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులు మధ్య జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశం. ఈవీఎంలు, ఓటర్ల జాబితాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఎన్నికల ప్రక్రియలను బలోపేతం చేయడంపై అంశాలపై అధికారులు చర్చలు జరపనున్నారు. చివరిసారిగా ఇలాంటి సమావేశం 1999లో జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షత వహిస్తారు. ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సమావేశం జరుగుతుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు, చట్టపరమైన, సాంకేతిక నిపుణులు పాల్గొంటారు. మొత్తం 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారులు పాల్గొనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ల పనితీరు, ఎన్నికల ప్రక్రియలు, లాజిస్టిక్స్ ను పెంపొందించడం, నిర్మాణాత్మక ఆలోచనల మార్పిడికి ఎన్నికల నిర్వహణలో సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడం అంశాలపై చర్చలు జరగనున్నాయి.ఎన్నికల ప్రక్రియలను బలోపేతం చేయడంతో పాటు, సాంకేతికత, ఈవీఎంలు, ఓటర్ల జాబితా అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఇటీవల ప్రారంభించినడిజిటల్ ప్లాట్‌ఫామ్, ఎన్నికల సేవలను క్రమబద్ధీకరించడంలో మార్పులు, సాంకేతికత వినియోగ కార్యాచరణ కార్యక్రమాలపై ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పటిష్టత, పారదర్శకత, భద్రత అంశాలపై రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు సీనియర్ ఎన్నికల అధికారులు..అన్ని ప్రాంతాలలో ఓటర్ల జాబితా తయారీని నియంత్రించే చట్టపరమైన మార్గదర్శకాలను సులభతరం చేయడానికి, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950కి సంబంధించి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఓటర్ల అర్హతపై చర్చలు జరగనున్నాయి. ఆర్టికల్స్ 243ఐ, 243జెడ్ఎ ప్రకారం పంచాయతీలు, మున్సిపల్ సంస్థలకు ఎన్నికల జాబితా తయారీ, నిర్వహణ పర్యవేక్షణ, దిశానిర్దేశం నియంత్రణను రాష్ట్ర ఎన్నికల కమిషన్లు కలిగి ఉన్నాయి. దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియ సహా త్వరలో జమిలి ఎన్నికల పై చర్చ జరుగుతున్న నేపథ్యం కేంద్ర రాష్ట్ర ఎన్నికల అధికారుల సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.ద్యోగాల కోసం ఇతర నగరాలకు వెళ్లే కార్మికులు, దూర ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు, అలాగే శారీరక ఇబ్బందులు ఎదుర్కొనే వృద్ధులు, వికలాంగులకు ఈ విధానం ఒక వరంలా మారనుంది. పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే, తమ వద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారానే సురక్షితంగా ఓటు వేసే వెసులుబాటును ఈ ఇ-ఓటింగ్ యాప్ కల్పిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో తగ్గుతున్న ఓటింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా బిహార్ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ ఉప ఎన్నికల్లో దీనిని విజయవంతంగా పరీక్షించింది. ఈ ఓటింగ్ సాంకేతికతతో పకడ్బందీ భద్రత డిజిటల్ ఓటింగ్ అనగానే భద్రతపై అనేక అంచనాలు ఉంటాయి. అందుకే బిహార్ ఎన్నికల సంఘం అత్యున్నత స్థాయి రక్షణ చర్యలను చేపట్టింది: ఫేషియల్ రికగ్నిషన్: ఓటరు గుర్తింపు కార్డు డేటాబేస్ ఆధారంగా ముఖ గుర్తింపు ప్రక్రియ ద్వారా అసలైన ఓటరును గుర్తిస్తారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ: వేసిన ప్రతి ఓటు ఎన్‌క్రిప్ట్ చేయబడి బ్లాక్‌చెయిన్‌లో రికార్డ్ అవుతుంది. దీనివల్ల డేటాను ఎవరూ ట్యాంపర్ చేయడం లేదా మార్చడం అసాధ్యం. డిజిటల్ ఈవీఎం: స్మార్ట్ కాంట్రాక్ట్ వ్యవస్థ ద్వారా డిజిటల్ పద్ధతిలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. రిటర్నింగ్ అధికారి డిజిటల్ సిగ్నేచర్ ఉంటేనే డేటా డీక్రిప్ట్ అవుతుంది. ఓటు వేయడం ఇప్పుడు సులభం ఓటర్లు ముందుగా అధికారిక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఓటీపీ ద్వారా మొబైల్‌ను ధ్రువీకరించుకోవాలి. ఆపై ఎపిక్ కార్డు వివరాలు నమోదు చేసి, లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా తమను తాము ధ్రువీకరించుకున్న తర్వాత నేరుగా ఓటు వేయవచ్చు. ఈ ప్రక్రియ అంతా అత్యంత రహస్యంగా, పారదర్శకంగా సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఏదైనా కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు సహజం. పాత ఫోటోలు స్పష్టంగా లేకపోవడం, ఇంటర్నెట్ అంతరాయాలు, డిజిటల్ అక్షరాస్యత లేకపోవడం వంటి సవాళ్లు ఉన్నప్పటికీ.. బిహార్ ఎన్నికల సంఘం నమూనా ఓటింగ్ ద్వారా ప్రజల్లో, రాజకీయ పార్టీల్లో నమ్మకాన్ని కలిగించగలిగింది. ఫలితాల లెక్కింపు కోసం కూడా ఏఐ ఆధారిత ఓసీఆర్ వ్యవస్థను వాడుతుండటం వల్ల మానవ తప్పిదాలకు తావు లేకుండా వేగంగా ఫలితాలు వెలువడనున్నాయి.. మరో వైపు ఏపీ, తెలంగాణ సహా 22 రాష్ట్రాల్లో ఓటర్ జాబితాలను సవరించబోతోంది. దీన్నే సర్ అని పిలుస్తున్నారు. అంటే.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని అర్థం. ఈ సర్ ద్వారా.. కేంద్ర ఎన్నికల సంఘం.. ఓటర్ల జాబితాల్ని పూర్తిగా పరిశీలించి, తప్పులను సరిచేస్తుంది. అంటే ప్రక్షాళన చేస్తుందన్నమాట. ఇది ఏప్రిల్ నుంచి మొదలయ్యే ఛాన్స్ ఉంది.ఈ సర్ ప్రక్రియను ఈసీ.. ఇప్పటికే బీహార్‌లో పూర్తి చేసింది. మరో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తి చేస్తూ ఉంది. మిగతా 22 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాల సంగతి చూడబోతోంది. ఇది పూర్తైతే.. ఓటర్ల జాబితాలో అక్రమాలు దాదాపు తొలగినట్లే అవుతుంది. అప్పుడు ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరాలు రాకపోవచ్చు. 2027లో కేంద్రం జనాభా లెక్కల గణన ప్రారంభించాలి అనుకుంటోంది. అప్పటికల్లా... ఓటర్ల జాబితాలను పర్ఫెక్ట్ చెయ్యాలి అని ఇలా ప్లాన్ చేస్తోంది.ఈ సర్ ప్రక్రియ మొదలయ్యాక.. ఎన్నికల అధికారులు, సిబ్బందీ.. ప్రతీ ఇంటికీ వస్తారు. ఇంట్లో అందరి ఓటర్ జాబితాల్నీ చెక్ చేస్తారు. పూర్తి వివరాల్ని క్రాస్ చెక్ చేస్తారు. ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే సరిచేస్తారు. ఓటర్ల జాబితాలో పేరు ఉండి, ఆ వ్యక్తి లేకపోతే, ఆ పేరును జాబితా నుంచి తొలగిస్తారు. కాబట్టి.. వాళ్లు వచ్చే లోపే.. ఏవైనా సమస్యలు ఉంటే.. మనమే ముందుగా సరిచేసుకోవడం మేలు.ఈ సర్ ప్రక్రియ ద్వారా.. కొన్ని లక్షల ఓటర్ల పేర్లను ఈసీ తొలగిస్తోంది. బెంగాల్‌లో 58లక్షల మందికి పైగా ఓటర్ల పేర్లను తొలగించింది సీఈసీ. ఇది నచ్చని సీఎం మమతా బెనర్జీ.. రచ్చ రచ్చ చేశారు. అసలు సర్ ప్రక్రియనే రద్దు చెయ్యాలన్నారు. కానీ.. సుప్రీంకోర్టు.. సర్ కొనసాగించాలనీ.. దానికి ఎలాంటి అడ్డంకులూ సృష్టించకూడదని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలాంటి అభ్యంతరాలు మన తెలుగు రాష్ట్రాల్లో రాకపోవచ్చు. కాకపోతే, ఎన్ని పేర్లను ఏపీ, తెలంగాణలో తొలగిస్తుందో అనే చర్చ మొదలైంది. చూద్దాం ఏం జరుగుతుందో.

# సీమ ఎత్తిపోతల దుష్ప్రచారంపై శివమెత్తిన మంత్రి నిమ్మల

(మొదటిపేజీ తరువాయి )

ఆ మాటకొస్తే అప్పటి టిఆర్ఎస్ మంత్రి హరీష్ రావు, అప్పటి ముఖ్యమంత్రి జగన్ తో మాట్లాడి మేమే సీమ ఎత్తిపోతల పథకం ఆపించామని చెప్పారు. నీళ్లు కావాలా, రాజకీయ ప్రయోజనాలు కావాలా అని అడిగితే నాటి మీ సీఎం జగన్మోహన్ రెడ్డి నీళ్లకు, నీళ్లు వదిలేసారని వార్తలు వచ్చాయని రామానాయుడు చెప్పారు. దీనికి మీరేం సమాధానం చెబుతారని వైసిపి సభ్యులను నిలదీశారు. పొరుగు రాష్ట్ర నేతలు వారి రాజకీయ లబ్ధి కోసం ఏవేవో అంటారు. మాట్లాడుతారు. కానీ ఇక్కడున్న మీరు వాస్తవాలు ఆధారంగా మాట్లాడాలి కదా అని రామానాయుడు ప్రశ్నించారు.అసలు సీమ ఎత్తిపోతల పథకం ఎందుకు ఆగింది, ఎవరి హయాంలో ఆగిందిలి? తెలిసి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రామానాయుడు సూటిగా ప్రశ్నించారు. 2020 ఫిబ్రవరి 20న అధికారంలో ఉన్నది. జగన్మోహన్ రెడ్డా, చంద్రబాబునాయుడా అని రామానాయుడు ప్రశ్నించారు. అదే ఏడాది అక్టోబర్ 29న ఈ ప్రాజెక్టుకి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టవద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఉత్తర్వులు ఇచ్చిన సంగతి వాస్తవమా? కాదా? అంటూ ఆ ఉత్తర్వులు ప్రతుల్ని చూపించారు. అయినా వైకాపా ప్రభుత్వం స్వార్థ చింతనతో ఎన్జీటీ ఉత్తర్వులను ఉల్లంఘించి పనులు ప్రారంభించిందన్నారు. దీంతో 2021 జులై 7వ తేదీన ఎన్జీటీ స్పందించి డి పి ఆర్ కి విరుద్ధంగా జరిగిన అన్ని పనులను నిలిపివేయమని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిన సంగతి మంత్రి రామానాయుడు శాసన మండలి దృష్టికి తీసుకువచ్చారు. అప్పుడు వైకాపా ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా, మరి నిద్రపోయారా అంటూ నిలదీశారు. చేసిన తప్పు సరిదిద్దుకోవటానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఉద్దేశం సాగునీటికి కాదు, కేవలం తాగునీటి కోసం మాత్రమే అని 2023 ఆగస్టు 11వ తేదీన 364 జీవో ద్వారా అఫిడవిట్ ఇచ్చి లిఖితపూర్వక అబద్ధం ఆడింది మీరు కదా అని రామానాయుడు వాస్తవాలను సభ ముందు ఉంచారు. ఆ తదనంతరం 2024 మార్చి 22వ తేదీ తమ ఉత్తర్వులు కాదని పనులు చేపట్టినందుకు ఎన్జీటీ 2.65 కోట్లు జరిమానా విధించిందని రామానాయుడు చెప్పారు. అప్పుడు ఉన్నది వైకాపా ప్రభుత్వమే కదా. చంద్రబాబు నాయుడుకి ఏరకంగా ఈ ప్రాజెక్టు సంబంధం ఉంది? అని ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో మొదలెట్టి. ఆ తరువాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని చేతకాని ప్రభుత్వం, చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అంటూ రామానాయుడు ఎద్దేవా చేశారు. కాబట్టి రాయలసీమ ద్రోహి జగనే అంటూ రామానాయుడు ఘాటుగా విమర్శించారు. 2014 -19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ జల వనరులకు గాను బడ్జెట్లో 14 వేల కోట్లు కేటాయించిన విషయాన్ని రామానాయుడు గుర్తు చేశారు. అలాగే 2019- 24 మధ్య వైకాపా ప్రభుత్వం కేవలం 2000 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. రాయలసీమలోని 17 లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను కంటిన్యూ చేస్తున్నామని, 3,850 కోట్ల వ్యయంతో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలని 730 కిలోమీటర్లు తీసుకెళ్లి శివారు భూములను సైతం సస్యశ్యామలం చేస్తున్నామన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. నేడు సీమలోని జలాశయాలన్నీ నిండుకుండల్లా జలకళతో చూడముచ్చటగా ఉన్నాయన్నారు. నాటి కృష్ణదేవరాయల కాలంలో తటాకాలన్నీ ఏమాదిరిగా ఉన్నాయో నేడు చంద్రబాబు నాయుడు హయాంలో కూడా రిజర్వాయర్లన్నీ అదే మాదిరిగా ఉన్నాయని సీమ ప్రజలు జేజేలు పలుకుతున్నారని రామానాయుడు చెప్పారు.

# ప్రతీ ఎకరాకు నీటితో తెలుగుతల్లికి జలహారతి

(మొదటిపేజీ తరువాయి )

**పోలవరం-నల్లమల సాగర్ లింకు రెండు రాష్ట్రాలకూ లాభమే**

పోలవరం - నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని.. పొరుగు రాష్ట్రం దీనిపై అభ్యంతరాలను తెలియచేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి శాసనసభలో వ్యాఖ్యానించారు. గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను మాత్రమే తరలించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. దీనికి తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందన్నారు. గత పాలనలో గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోతే వాటిని పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని.. పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయినా దానిని గుర్తించలేని పరిస్థితి సీఎం ఎద్దేవా చేశారు. తాను చేయని తప్పు కు అరెస్టు చేసిన తనను 53 రోజుల పాటు జైల్లో పెట్టారని సీఎం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. నీటి భద్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ సాగునీరు, పరిశ్రమలకు నీరు ఇచ్చేలా సంకల్పంతో పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

# పుట్టినరోజు వేడుక..








సీనియర్ టీడీపీ నాయకులు, సహృదయులు, మిత్రులు యార్లగడ్డ శ్రీనివాసరావు - శ్రీమతి సుజన గారి మనుమడైన చిరంజీవి జయాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుక (గుత్తికొండ వంశీ - శ్రీజ దంపతుల కుమారుడు) 25 వ తేదీ బుధవారం రాత్రి మేకావారిపాలెం RK కన్వేషన్ లో జరిగిన సందర్భంలో జయాన్ష్ ను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గారు, చల్లపల్లి రాజా వంశస్తులైన యార్లగడ్డ రామేశ్వర ప్రసాద్ గారు, రాష్ట్ర టీడీపీ నాయకులు, హైకోర్టు అడ్వకేట్ గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ గారు, రాష్ట్ర న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరావు గారు, DRO CC తూము వెంకటేశ్వరావు గారు మరియు రిటైర్డ్ EORD, అంబేద్కర్ అభిమాని దాసి సీతారామరాజు తదితరులు.

# ప్రత్యేక యానాదుల కార్పొరేషన్, ఎస్టీ వర్గీకరణ కోసం అర్ధ నగ్న ప్రదర్శన



విజయవాడ తెనాలి ఫిబ్రవరి 26 ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో )

యానాదుల అభివృద్ధికి ప్రత్యేక యానాదుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్టీ వర్గీకరణ చేయాలని కోరుతూ ధర్నా చౌక్ లో గురువారం రాష్ట్ర యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, కడప జిల్లా అధ్యక్షుడు నీలం సురేంద్ర కడప కర్నూలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి, ధర్నాలో తమ అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి పొన్నూరు అంకమ్మ రావు మాట్లాడుతూ ఎదుగు



బొదుగూ లేని తమ యానాదులు రాష్ట్రవ్యాప్తంగా గర్భ దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక యానాదుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆదుకోవాలని, ఎస్టీ వర్గీకరణ చేసి, రాజ్యాంగ ఫలాలు అందుకోని ఎస్టి కులాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు చిన్నపెంచలయ్య, బాపట్ల జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య, యానాది సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వ్యాపారస్తులు చెల్లించాలి.

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )ఫిబ్రవరి-26**

వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఇటువంటి పెనాల్టీ లేకుండా ఫిబ్రవరి 28వ తేదీ లోపు చెల్లించాలని లేనియెడల మార్చి 31 లోపు 25% పెనాల్టీతో చెల్లించవలసి ఉంటుందని మార్చి దాటిన తర్వాత 50% పెనాల్టీతో చెల్లించాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని ప్రతి దుకాణ షాపుకు వెళ్లి లైసెన్స్ ఫీజును కట్టించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొందరు వ్యాపారస్తులు లేబర్ లైసెన్స్ ఉంది అని ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం లేదని,ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని కావున పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ వెంటనే తీసుకోవాలని లేనియెడల పట్టణంలో ఉన్న వ్యాపారస్తులకు నోటీసులు పంపించి కోర్టులో కేసు ఫైల్ చేసి కోర్టు ద్వారా జరిమానా విధించేటట్టు చేస్తుందని తెలిపారు..

# జిల్లా అధికారులుగా ఇరువురు

బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్:బాపట్ల జిల్లాకు జిల్లా రిజిస్టర్ గా శ్రీనివాసరావు పదోన్నతి పై నియమితులు కాగా మరొకరు జిల్లా కో - ఆపరేటివ్ అధికారి (ఇన్చార్జిగా) పదోన్నతి పొంది ఇరువురు వేరువేరుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వివరాల్లోకి వెళితే బాపట్ల జిల్లాకు నూతన జిల్లా రిజిస్ట్రార్ గా పదోన్నతి పై నియమితులైన శ్రీ పంగులూరి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ని కలిసి పూల మొక్కను అందజేశారు. బాపట్ల జిల్లాలో జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారిగా పనిచేయుచున్న శ్రీ కె. యలమందరావు జిల్లా కో-ఆపరేటివ్ అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.






# గ్రామీణ ప్రాంతాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## -అసెంబ్లీలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు విజ్ఞప్తి

మైలవరం, ఫిబ్రవరి 26: ( లక్ష్యం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తులను డొంక రోడ్లపైనే తరలిస్తారని అన్నారు. గడచిన ఏడేళ్లుగా ఎన్నో ప్రకృతి వైపరీత్యాల వల్ల డొంక రోడ్లు చాలా చోట్ల ధ్వంసమయ్యాయన్నారు. కానీ వీటి అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న



చందంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో నిధులు ఉన్నా కూడా వీటి వినియోగాన్ని ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇది ఒక్క మైలవరం నియోజకవర్గానికే పరిమితమైన సమస్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య అన్నారు. గతంలో ఏ.ఎం.సిల ఆధ్వర్యంలో డైరెక్టర్లు, స్థానిక పాలకులు అందరూ భాగస్వాములై మార్కెట్ యార్డుల నిధులు వెచ్చించి డొంక రోడ్లను అభివృద్ధి చేసేవారన్నారు. ప్రభుత్వం దీనిపై పరిశీలించి ఏ.ఎం.సి నిధులతో డొంక రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకునే విధంగా తగు అనుమతులు జారీ చేయాలని కోరారు.

# నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కూటమి ప్రభుత్వం కృషి

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

మైలవరం, (ఇబ్రహీంపట్నం), ఫిబ్రవరి 26: ( లక్ష్యం ప్రతినిధి):

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక కార్యాచరణతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామంలో రూ.4.2 కోట్ల హడ్కో నిధులతో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కిలేశపురం గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. దీనివల్ల లో ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్య తీరిపోనున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలనే ప్రధాన లక్ష్యంతో విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - పోస్టర్లను విడుదల చేసిన కలెక్టర్



గుంటూరు, ఫిబ్రవరి 26 : ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పోస్టర్ ను విడుదల చేశారు. 5వ తరగతిలో ప్రవేశానికి మరియు 6,7, 8 తరగతలలో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశానికి, ఇంటర్మీడియట్, డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానిస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. మార్చి 31 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేయవచ్చుని, ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రవేశ పరీక్షల కన్వీనర్, గుంటూరు ఏపి ఆర్.జె.సి (ఉర్దూ బాలురు) కళాశాల ప్రిన్సిపాల్ పి. సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ (ఋా=జు×) సొసైటి ఆధ్వర్యములో గల పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. ప్రామాణిక విద్య, వసతి సౌకర్యాలు కలిగిన ఈ విద్యా సంస్థల్లో ముస్లిమ్ మైనారిటీ విద్యార్థులు, ఎస్.సి, ఎస్.టి, బిసి - బి, బిసి - సి విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఏపి ఆర్.జె.సి సెట్ (A.P.R.J.C ` CET), డి.సి సెట్ (DC`CET) 2026 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. https://aprs. apcfss.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఫిబ్రవరి 18 నుండి మార్చి 31 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 2025 -26 సంవత్సరంలో 10వ తరగతి మార్చి నెలలో జరిగిన పరీక్షలలో పాస్ అయిన విద్యార్థులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. గుంటూరు ఏపి ఆర్.జె.సి (ఉర్దూ బాలురు) కళాశాలలో ఎం.పి.సి, బైపిసి గ్రూపులలో 40 సీట్లు చొప్పున, సి.ఇ.సిలో 35 సీట్లు ఉన్నాయని తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు కూడ ప్రవేశ పరీక్ష ద్వార మాత్రమే కళాశాలలో చేరుటకు అర్హులని తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో నీట్, జె.ఇ.ఇ వంటి జాతీయ స్థాయి పోటీలకు మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గురుకులం అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలువాట్సాప్ గవర్నెన్స్




గుంటూరు, ఫిబ్రవరి 26 : ప్రజల చేతిలో ప్రభుత్వం, వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్టాండిలను ఏర్పాటు చేశారు. ప్రజలందరికీ వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కలుగుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా యోచించి ఏర్పాటు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజలకు సేవలు అందించడానికి ఉపయోగించే డిజిటల్ గవర్నెన్స్ మోడల్ అన్నారు. ప్రజలు స్మార్ట్ఫోన్లో నేరుగా ప్రభుత్వ సేవలను పొందవచ్చిన్నారు. మన మిత్రగా నామకరణం చేసిన ఈ యాప్ ద్వారా జనన, మరణ, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, విద్యా సేవలు, పెన్షన్, నీటి కనెక్షన్, భూమి/ఆస్తి సేవలు, గ్రామ/పట్టణ సేవలు తదితర సేవలు ఫోన్ ద్వారా పొందవచ్చున్నారు. వాట్సప్ +91-95523-00009 నంబర్ ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ఆ నంబరుకు హాయ్ అని మెసేజ్ పంపించడం ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ప్రజలకు సులభ, వేగవంతమైన సేవలు అందుబాటులోకి తేవడం, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రయాణం, సమయం, ఖర్చు తగ్గించడం, సర్టిఫికెట్లను డిజిటల్ గా అందించడం జరుగుతుందని చెప్పారు.

# క్రీడలతో ప్రజలకు ఆరోగ్యం - సంతోషం

**- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి**

**- క్రీడాస్ఫూర్తి పెంచేందుకే ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు**

**- ప్రజలు, ముఖ్యంగా యువతలో క్రీడలపట్ల ఆసక్తి పెంచేందుకే ప్రజాప్రతినిధులకు ఆటల పోటీలు.**

**- ఏపీ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా సరదాగా వాలీబాల్ ఆడిన మాజీమంత్రి**

చిలకలూరిపేట, ఫిబ్రవరి - 26 (లక్ష్యం న్యూస్)

ప్రజలకు క్రీడల్లో ఆసక్తి పెంచి, వారి ఆరోగ్యం, సంతోషాన్ని రెట్టింపు చేయాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా క్రీడాపోటీలు నిర్వహించాలనే ఆలోచన చేశారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

విజయవాడలో జరుగుతున్న ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ -2026లో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహిస్తున్న క్రీడల్లో భాగంగా రెండోరోజు ఆయన నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబుతో జట్టుకట్టి, నక్కాఆనంద్ బాబు, పితాని సత్యనారాయణతో టీమ్ తో సరదాగా వాలీబాల్ ఆడారు. ఆట ముగిసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ప్రజల్ని ఎల్లప్పుడూ ఆనందాల మూడ్ లో ఉంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

కూటమిప్రభుత్వం ప్రజాసంతోషానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల్ని ఎల్లప్పుడూ ఆనందాల మూడ్ లో ఉంచాలన్న లక్ష్యంతోనే పాలకులు రాష్ట్రవ్యాప్తంగా కొండవీడు తరహా ఉత్సవాలను, కోటప్పకొండ వంటి తిరునాళ్లను ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రాన్ని హ్యాపీ మోడ్ లో ఉంచేందుకు ప్రజాప్రతినిధుల్ని ప్రభుత్వం ఆటల్లో భాగస్వాములను చేసిందన్నారు. క్రీడల్లో యువతలో ఆసక్తిపెంచాలన్న ఉద్దేశం కూడా దీనిలో భాగమన్నారు. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం నుంచి ఉపశమనం పొందాలంటే ఈ తరహా క్రీడలే ప్రధాన మార్గమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.



# వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జోగి రమేష్





మైలవరం,ఫిబ్రవరి: 26( లక్ష్యం ప్రతినిధి ) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటులో భాగంగా నేడు మైలవరం నియోజకవర్గం,మైలవరం పట్టణము లో ఏర్పాటు చేసిన సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశంలో ముఖ్య అధితులుగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మరియు మైలవరం నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ జోగి రమేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శీను మైలవరం మండల పార్టీ అధ్యక్షులు దేవరకొండ ఆంజనేయులు. మైలవరం మార్కెట్ యార్డ్ మాజీ అప్పిడి సత్యనారాయణ రెడ్డి. వైసీపీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు

# నూతన గదుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం..



**రెడ్డిగూడెం,ఫిబ్రవరి :26 (లక్ష్యం ప్రతినిధి )**

రెడ్డిగూడెం గ్రామం కాపుల బజారు నందు అంక్కమ్మ తల్లి గుడి వద్ద నూతన గదుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు...నిర్మాణానికి సహకరించిన పాలంకి విజయభాస్కర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియచేసినారు..

# తండాలో భజన సమాజం ప్రారంభం



మైలవరం, ఫిబ్రవరి 26: ( లక్ష్యం ప్రతినిధి ): హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా మైలవరం మండలం సీతారామపురం తండా రామాలయం నందు బుధవారం రాత్రి జిల్లా ధార్మిక మండలి కార్యవర్గ సభ్యులు బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యములో భజన సమాజం ప్రారంభోత్సవం జరిగినది. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతి గ్రామంలో ముఖ్యంగా ప్రతి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో భజన సంఘాలు ఏర్పడి క్రమం తప్పకుండా ఆధ్యాత్మిక కార్యక్రమములు నిర్వహించవలెనని సూచించారు. 20 మంది సభ్యులతో జమలా నాయకత్వంలో ఏర్పడిన భజన సంఘమును అభినందించారు. గ్రామస్థులతో పాటు మైలవరం శ్రీవారి సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మార్చి 1న భారత ప్రధాన న్యాయమూర్తి రాక



గుంటూరు, ఫిబ్రవరి 26 : భారత సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్చి 1వ తేదీన జిల్లాకు రానున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతిలో మార్చి 1వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు ఏపి జ్యుడిషియల్ అకాడమీ భవనానికి, ఎపి హై కోర్టు అతిథి గృహ భవనానికి శంకుస్థాపన., హై కోర్టు న్యాయమూర్తుల రెసిడెన్షియల్ ఎంక్లేవ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు.

# కిల్కారి కాల్ సేవలు -గర్భిణీ లు , బాలిశీతల కు ప్రయోజనాలు

**మచిలీపట్నం ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**



గురువారం బందర్ కోట మరియు శారదా నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో కిల్కారి ప్రోగ్రాం పైన ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది. కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు కిల్కారి కాల్ సర్వీస్ పైన ఌూనాూం, ఌచీవీం౹ూఎజ స్టాఫ్ కి అవగాహన కలిపించారు.కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణీ, బాలిశీతల కొరకు ప్రవేశం పెట్టటం జరిగింది. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లీ మరియు బిడల యొక్క ఆరోగ్య సమాచారం అందిచబడుతుంది. ఈ కిల్కారి కాల్స్ గర్భిణీ 4 వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెల కు ఒక సారి గర్భిణీ, బాలిశీతల యొక్క మొబైల్స్ కి వస్తాయి . కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 , ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు బాలింతలు వాళ్ళ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్ల అయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వెళ్ళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలిశీతలు ఉపయోగిశీచుకోవాలిని కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐతీ. పరమేశ్వరి గారు, ఐతీ. తాజుద్దీన్ గారు, ఏనఎం మరియు ఆశలు పాలుగోన్నారు.

# వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వెళ్లాలి



**- కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ**

**- లీడర్షిప్ ఎక్సెలెన్స్ అచీవ్మెంట్జూ ప్రోగ్రామ్**

**కృష్ణా విశ్వవిద్యాలయం: మచిలీపట్నం ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**

విద్యార్థులు, యువత వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వెళ్లాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పిలుపునిచ్చారు. మంగళవారం సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో ఏర్పాటుచేసిన లీడర్షిప్ ఎక్సెలెన్స్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 789 ఫార్ములాను పాటించాలని, ఏడు గంటల నిద్ర, ఎనిమిది గంటల చదువు, తొమ్మిది గంటల ఇతర వ్యాపకాలు కోసం కేటాయించాలని సూచించారు.రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ గొప్పదనాన్ని విదేశాల్లో చాటిన వివేకానందుని స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, మచిలీపట్నం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఆంజనేయ కుమార్, సౌభాగ్యలక్ష్మి, సాయికృష్ణ చైతన్య తదితరులు ప్రసంగించారు. అనంతరం లీడర్షిప్ ఎక్సెలెన్స్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్ పై జిల్లా సత్యసాయి సేవా సంస్థ ల అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్ తనదైన శైలిలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల "చలో విజయవాడ"ను జయప్రదం చేయండి

## ఎపిడబ్ల్యుజెఎఫ్ కృష్ణాజిల్లా కమిటీ డిమాండ్

ఉయ్యూరు ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చిన 4న తలపెట్టిన జర్నలిస్టుల చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్షులు జె.వెంకటప్పయ్య, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాస్ కోరారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులో బుధవారం ఏర్పాటుచేసిన ఎపిడబ్ల్యుజెఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం స్థానిక మార్కెట్ యార్డ్ లో బుధవారం జరిగింది. మార్చి 4న విజయవాడలో జరగనున్న చలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జె వెంకటప్పయ్య, వై శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించుకునేందుకు ఎపిడబ్ల్యుజెఎఫ్ కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు సమస్య చాలాయేళ్లుగా అపరిష్కృతంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రణాళికలో ప్రకటించడంతో అందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. జర్నలిజం రక్షణ లేని వత్తిగా మారిపోయిందని, ఈనేపథ్యంలో భద్రత, పని పరిస్థితులు, ఇతర సదుపాయాలు తదితర అంశాలన్నింటిపై అధ్యయనం చేసేందుకు మెరుగైన చర్యలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని దాదాపు 18 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఆయా ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని, మన రాష్ట్రంలో కూడా జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తాత్కాలిక భరోసా కింద ఆర్థిక సాయాన్ని రూ.50వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యబీమా ద్వారా ఆరునెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని కోరారు. పిల్లలకు అన్ని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే ఉచిత విద్య అందించాల న్నారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోం మంత్రి నేతత్వంలో హైపవర్ కమిటీ, జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కూడిన కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఏర్పాటు చేయలేదని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ కమిటీ తక్షణమే పునరుద్ధరించాలని, ఈ కమిటీల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని, వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ రూ.50కోట్లను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు దేవరపల్లి అజయ్ కుమార్, రఘురాం, గోపాలస్వామి, ప్రసాద్ , బాలిరెడ్డి ప్రకాష్, ధీరజ్, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి**
**రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు సుముఖంగానే ఉంటుందని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి నాలుగో తేదీన విజయవాడలో నిర్వహించనున్న సదస్సుకు కొండా ప్రవీణ్ మద్దతునిచ్చారు. జర్నలిస్ట్ సోదరులు హాజరుకావాలని కోరారు. ముందుగా స్థానిక జర్నలిస్టులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. తమ వంతు సాయంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం

## - కోడూరు మండలంలో ఘనంగా ప్రారంభం

**కోడూరు ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**

ఈ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి 15 న మంగళగిరిలో తొలి సభ్యత్వం తీసుకుని ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, లక్షలాదిమంది క్రియాశీల కార్యకర్తలను తయారు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అవనిగడ్డ శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు. కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, గారి ఆధ్వర్యంలో. బచ్చు వెంకటేష్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 26 నుండి మార్చి 10 2026 వరకు ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని గ్రామీణ స్థాయిలో భలేపితం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండటంతో పాటు వారికి బీమా సౌకర్యం కల్పించాభాడుతుంది . పార్టీ కోసం కష్టపడి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని జనసేన కుటుంబంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోడూరు మండల జనసేన నాయకత్వం కోరుతుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గంగయ్య మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్



రాష్ట్రవ్యాప్తంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది, అయితే అవనిగడ్డ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలని, మరుముఖ్యంగా కోడూరు మండలం ముందు ఉండాలని అన్నారు.ఈ జనసైనికులకు వాలంటీర్స్ ముందుండి నడిపించాలని వారికి వివరించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే కోడూరు మండలం ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామని జనసేన యువ నాయకులు బచ్చు వెంకటేష్ అన్నారు. వీరితోపాటు జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కోట రాంబాబు, కోడూరు పిఎసిఎస్ చైర్మన్ పోతబోయిన కరుణ్ కుమార్, చురుగ్గా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, తెలుగుదేశం సీనియర్ నాయకులు బడే గాంధీ, లైన్స్ క్లబ్ చైర్మన్ పోతబోయిన సీతారత్న సాయిబాబా, కోట రాంబాబు, పూతబోయిన కరుణ్ కుమార్, బచ్చు వెంకటేష్,సిద్దినేని అశోక్ నాయుడు, జరుగు పోతురాజు, అప్పికట్ల వినోద్, కడవకల్లు శ్రీనివాసరావు, కోట సుబ్బారావు, పోతబోయిన వెంకటేశ్వరరావు, ఉల్లి వెంకటేశ్వరరావు, మల్లా వెంకటేశ్వరరావు, కోట సురేంద్ర, బడే కృష్ణ, పెద్ది బాబురావు, బచ్చు పూర్ణచంద్రరావు, జరుగు కిరణ్ బాబు, పోతబోయిన రత్నకుమార్, బడే వెంకటేశ్వరరావు, కాగిత నాగేశ్వరావు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను సందర్శించిన అధికారులు

మైలవరం, ఫిబ్రవరి 26: ( లక్ష్యం ప్రతినిధి ): మైలవరం మండలం లోని వెల్వడం - 1 మరియు వెల్వడం - 2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో జరిగిన పీర్ ఎడ్యుకేట్ ట్రైనింగ్ ను రాష్ట్ర రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.కిరణ్, జిల్లా రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.మాధవి గురువారం సందర్శించారు. యన్ టీ ఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా.సుహాసిని ఆదేశాల మేరకు చంద్రాల పి హెచ్ సీ వైద్యాధికారి డా. ప్రియాంక ఆధ్వర్యంలో వెల్వడం విలేజ్ స్కూల్స్ లోని 10- 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకి వెల్వడం 1&2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సత్యవాణి, కేజియా కుమార్ ల చే పీర్ ఎడ్యుకేటర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలకి న్యూట్రిషన్, ఎనీమియా, హెల్త్ ప్రాక్టిసెస్, సబ్స్టాన్స్ అబ్యూస్ అండ్ రిస్క్ బిహేవియర్



ప్రివెన్షన్, ఋతు పరిశుభ్రత, మెంటల్ హెల్త్,వైలెన్స్ అండ్ ఇంజురీ సేఫ్టీ ప్రీకాషన్స్ మరియు వివిధ వాటి మీద పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం రాష్ట్ర రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.కిరణ్ , జిల్లా రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.మాధవి ట్రైనింగ్ ను సందర్శించారు. హాజరైన పిల్లలను ప్రశ్నలు అడిగి అవగాహనను పరిశీలించారు. పిల్లలతో ముచ్చటించి తగిన జాగ్రత్తలు, అలవాట్లు నేర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రాల పిహెచ్సి డాక్టర్ ప్రియాంక,చంద్రాల పిహెచ్సి సి హెచ్ ఓ రాహేలమ్మ, వెల్వడం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సత్యవాణి, కేజియా కుమార్ హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు,ఏఎన్ఎం లక్ష్మి,మరియు ఆశ వర్కర్లు శైలజ, రమణ, ప్రశాంతి,జ్యోతి, వరలక్ష్మి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# పేదల ఇళ్లు కూల్చడం ప్రభుత్వ పనా?

## - రెడ్ ఫ్లాగ్ ప్రశ్న

విజయవాడ: ఫిబ్రవరి 2 6 లక్ష్యం న్యూస్

ప్రభుత్వమంటే ప్రజల ప్రభుత్వం, ప్రజలే ఎన్నుకుంటారు? అదే ప్రజాస్వామ్యం అంటారు. కానీ ఏకంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మంజిల్లాలోని కలెక్టర్ కార్యాలయం పక్కనే 1000 కుటుంబాలు ఇళ్ళు కట్టుకుని నివాసం ఉంటే వాటిని ప్రభుత్వం తన బలగాలతో కూలగొట్టింది. ప్రభుత్వమంటే ప్రజలకు భూములు, ఇళ్ల స్థలాలు పంచుతుంది. కానీ ప్రజా ప్రభుత్వమనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూములు పంచకపోగా, భూముల్లో ఉన్నా పేదలు 12 సంవత్సరాలు క్రితం కట్టుకున్నా ఇళ్లను కూల్చటం ప్రభుత్వానికి తగునా అని యంయల్ పిఐ( రెడ్ ఫ్లాగ్) ఏపి కమిటీ కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం కూల్చివేత ఇళ్లను ఆపాలని, బాధితులకు అండగా ఉండాలని కోరుతున్నాము. వారికి అండగా ఉన్నా, ప్రభుత్వం కూల్చివేతను సమాజం దృష్టికి తీసుకుని వస్తున్నా జర్నలిస్ట్ లను ఎక్కడికక్కడ అరెస్టులు చేయటాన్ని రెడ్ ఫ్లాగ్ తీవ్రంగా ఖండిస్తుంది.

# అవనిగడ్డ డీఎస్పీ బదిలీ



అవనిగడ్డ డీఎస్పీగా పనిచేస్తున్న డీఎస్పీ విద్యశ్రీ ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆమెను గ్రే1 (+1) విభాగానికి డిప్యూటీ కమిషనర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన పరిపాలనా మార్పుల నేపథ్యంలో ఈ బదిలీ జరిగింది.అవనిగడ్డలో విధులు నిర్వహించిన కాలంలో డీఎస్పీ విద్య శ్రీ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. పలువురు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించి మంచి గుర్తింపు పొందారు. ఆమెకు స్థానిక ప్రజలు, అధికారులు అభినందనలు తెలిపారు.

# మాజీ ఎంపీ కొత్తపల్లి గీతాను కలసిన బిజెపి నేతలు.

**అరకు మాజీ పార్లమెంటు సభ్యురాలు కొత్తపల్లి గీతను బిజెపి నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు.**




**చల్లపల్లి ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**

చిట్టూర్పు గ్రామానికి చెందిన పరుచూరి పిచ్చేశ్వరరావు సతీమణి కోటేశ్వరమ్మ ఇటీవల మరణించారు. తన అత్త కోటేశ్వరమ్మ మరణించడంతో చిట్టూర్పు గ్రామంలో గురువారం జరుగుతున్న పెద్దకర్మ కార్యక్రమానికి కొత్తపల్లి గీత వచ్చారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మ చిత్రపటానికి తన భర్త రాంబాబుతో కలిసి గీత పూలమాలలతో నివాళులు అర్పించారు.కొత్తపల్లి గీతాను పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి జిల్లా కార్యదర్శి వేములపల్లి శ్రీహరి, గ్రామ ప్రముఖులు మల్లంపాటి లీలా కుమార్, బిజెపి ఘంటసాల మండల అధ్యక్షులు తాళ్లూరి హరిప్రసాద్, మేక శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అభిదా ఆరిఫ్ & సన్స్ పేరిట

## పేదలకు రంజాన్ తోఫా పంపిణీ..




**తిరువూరు,ఫిబ్రవరి :26 (లక్ష్యం ప్రతినిధి )**

తిరువూరు పట్టణం లైన్ బజార్ లో అభిదా గారి ఇంటి వద్ద అభిదా ఆరిఫ్ & సన్స్ పేరిట పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న అల్లాహ్ దైవ సేవకురాలు " అభిదా ఖాతున్ " రంజాన్ తోఫా పంపిణీ చేయటం తో పేద ముస్లిం మహిళలలో వెల్లివిరిసిన ఆనందం ప్రతీ ఏడాది పేదలందరూ సంతోషం గా రంజాన్ పండుగ జరుపుకోవాలనేదే అభిదా సంకల్పం అభిదా కు పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలియజేస్తున్న ముస్లిం ప్రజానీకం

# వచ్చే మే నెల 3 వ తేదీన జరగనున్న నీట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

**మచిలీపట్నం ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉన్నతాధికారులకు తెలిపారు. గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాజేష్ లఖన్ నీట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్య కమిషనర్ భరత్ గుప్తా తో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో రెండు కేంద్రాలలో నీట్ పరీక్షలు నిర్వహించనున్నామని అందులో కేంద్రీయ విద్యాలయం, కృష్ణ విశ్వవిద్యాలయం ఉన్నాయన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, నీట్ పరీక్షల నిర్వహణ సమన్వయకర్త మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, పరీక్ష కేంద్రం పర్యవేక్షకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# తిరుమలశెట్టి ఆదినారాయణ స్ఫూర్తి

## ప్రతి ఒక్కరికి ఆదర్శం బండి రామకృష్ణ



మచిలీపట్నంకు చెందిన తిరుమలశెట్టి ఆదినారాయణ 40,000 వేలరూ విలువచేసే మూడు చక్రాల విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాన్నిజనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ చేతుల మీదుగా జనసేన పార్టీ మచిలీపట్నంకార్యాలయంలో పెదకానూరుకు చెందిన పట్టపువెంకటస్వామికి అందజేశారుఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ తిరుమలశెట్టి ఆదినారాయణ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని పుట్టుకతో నడవలేని విభిన్న ప్రతిభావంతుడైన పట్టపు వెంకటస్వామికి కు 40 వేల విలువైన విద్యుత్ ఛార్జింగ్ మూడు చక్రాల వాహనాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని తెలిపారుసమాజంలో నిరుపేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం నుండి సహకారం అందజేస్తామని ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం మానవత్వానికి నిదర్శనమని బండి రామకృష్ణ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బందరు టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గడ్డంచిన్న శివయ్య లి ప్రతినిధులు రాసంశెట్టి సాంబశివరావు,దాసరిశివ నాగేంద్రం, కూనసాని శివ నాంచారయ్య చలమలశెట్టి వెంకటనాగరాజుజనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, దివి మహేశ్ పట్టపు వెంకటేశ్వరరావు,చిమట ఓంకారం, మోపిదేవి ఏడుకొండలు, పంచకర్ల శ్రీనివాస్, చలమలశెట్టి రమేష్,వాళ్లే రామినాయుడు,ఈవనమణిబాబు, తదితరులు పాల్గొన్నారుమచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు సెల్ నెంబర్ 9247443754

## తండ్రి కి తగ్గ కుమార్తె..



అవనిగడ్డ నియోజకవర్గంలో స్వచంద ఎన్నో స్వంచంద సేవ కార్యక్రమాలు చేస్తున్న శ్రీ తోట శ్యామ్ కిషోర్ నాయుడు గారి కుమార్తె తండ్రి కి తగ్గ కుమార్తెగా పేరు తెచ్చుకుంది నిన్న జరిగిన రాజా నగరం మెడికల్ కాలేజీ PSL కాలేజీ లో ప్రొపెసర్ భవాని చేతుల మీదుగా MBBS పట్టాను తోట వెంకట లక్ష్మి సరస్వతి అందుకుందిహౌస్ సర్జన్ MBBS పూర్తిచేసింది. కుటుంబ సభ్యులు సమక్షంలో తోట శ్యామ్ కిషోర్ నాయుడు,పద్మావతి, శ్యామ్ కృష్ణ సాయి దిరేజ్,నరసింహనాయుడు సమక్షంలో పట్టా అందుకున్నారుతోట శ్యామ్ కిషోర్ నాయుడు గారు తమ కూతురు MBBS పూర్తి చేయడం ఆనందం వ్యక్తం చేశారు. అవనిగడ్డ పలువురు అభినందించారు

## అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి



మైలవరం, ఫిబ్రవరి 26: ( లక్ష్యం ప్రతినిధి ): అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో గడచిన ఐదేళ్లలో మండల అభివృద్ధికి కృషి చేశానని మైలవరం మండల పరిషత్ అధ్యక్షురాలు ఇస్లావత్ ప్రసన్న రాణి స్పష్టం చేశారు. మైలవరం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె అధ్యక్షోపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో మండలంలో అవసరమైన అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఎటువంటి వివాదాలకు, విభేదాలకు తావు లేకుండా అభివృద్ధి విషయంలో తనకు సహకరించిన అందరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీడీవో పి అనురాధ మాట్లాడుతూ మైలవరం మండలంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో అధికారుల సహకారంతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వెలుగు ఏపిఎం శామ్యూల్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన శాఖల అధికారులు తమ తమ శాఖల పనితీరును వివరించారు. అనంతరం వచ్చే ఏప్రిల్ నెలలో ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీడీవో అనురాధ ఎంపీటీసీలను, సర్పంచ్లను, ఎంపీపీని ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రజాప్రతినిధులు పలువురు మాట్లాడుతూ తమకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## తెనాలిలో తృప్తి క్యాంటీన్ ప్రారంభం



తెనాలి ఫిబ్రవరి 26 (లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) తెనాలి రత్న టాకీస్ వద్ద గురువారం నూతనంగా తృప్తి క్యాంటీన్ ప్రారంభించారు. మున్సిపల్ సిటీ మిషన్ మేనేజర్ విజయలక్ష్మి కుమారి, క్యాంటీన్ లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, నిర్వాహకులకు అప్పగించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తోటకూర వెంకటరమణారావు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ లో ఘనంగా ఎస్ ఎల్ సి కార్యక్రమం





మైలవరం, ఫిబ్రవరి 26: ( లక్ష్యం ప్రతినిధి ): మైలవరంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించాలనే లక్ష్యంతో ఎస్ ఎల్ సి ప్రోగ్రామ్ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ సత్యానంద్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ"విద్య అనేది కేవలం పుస్తకాల జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాలి, అందుకు ఎస్ ఎల్ సి వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, బాధ్యతా భావం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి అని ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని పొందుతారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, టైమ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించే విధంగా వివిధ యాక్టివిటీ లను ఏర్పాటు చేశారు. వీటిలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఇది తమ పిల్లలలో వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

# నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

## -చిట్టూరి హైస్కూల్లో రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శన





**విజయవాడ, ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ లోని చిట్టూరి హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం, సైన్స్ సమగ్ర మహోత్సవ 2వ 26 నిర్వహిస్తున్నట్లు చిట్టూరి హై స్కూల్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డి. సుజాత చెప్పారు. గురువారం స్కూల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 4500 పాఠశాలల నుంచి 30 వేల మంది విద్యార్థులతో ఒకే సమయంలో సైన్స్ పోటీలు నిర్వహించారని వీటిలో ఫైనల్ దశకు ఎంపిక చేసిన 30 ప్రాజెక్టులతో శుక్రవారం ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వీరిలో విజేతలకు అదేరోజు బహుమతి ప్రధానం చేస్తామని చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇన్వెస్ట్మెంట్ శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శివనాద్, శాసనసభ్యులు శ్రీ బోండా ఉమామహేశ్వరరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ శ్రీ ఎం. టి కృష్ణ బాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ జి. లక్ష్మిషా, జాయింట్ కలెక్టర్ శ్రీమతి యిలక్కియ అతిధులుగా పాల్గొంటున్నట్లు చెప్పారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేసునేని వెంకటేశ్వర్లు మొత్తం కార్యక్రమాన్ని సమన్వయ పరుస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపల్ శ్రీమతి పి. హారిక మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు పెంచాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్కూల్ ట్రెజరర్ శ్రీ మాడుగుల వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 30 ప్రాజెక్టులతో విద్యార్థులు ప్రదర్శన ఏర్పాటు చేస్తామన్నారు. సాంస్కృతిక ప్రదర్శన అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం జరుగుతుందని చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల బ్యాక్ లాక్ సీట్ల భర్తీ కొరకు

# ప్రవేశ పరీక్ష వాయిదా. డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎస్ . శ్రీదేవి

**ఫిబ్రవరి 26.కారంపూడి. (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ లోని గురుకుల పాఠశాలలు , రెసిడెన్షియల్ స్కూల్లో గతంలో భర్తీ చేయగా మిగిలిన సీట్ల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షను 08.03.2026 (ఆదివారం) కు మార్చినట్లు గుంటూరు జిల్లా డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎస్. శ్రీదేవి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 6 వ తరగతి మరియు 7 వ తరగతి ప్రవేశపరీక్ష మార్చి 8 ,2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి 11.30 గంటల వరకు , 8 వ తరగతి, 9 వ తరగతి, 10 వ తరగతి ప్రవేశ పరీక్ష ఆరోజు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 3.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

**01.03.2026 తేదీన యధావిధిగా 5 వ తరగతి ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష**



ఆదివారం నాడు (01.03.2026) యధావిధిగా ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు జరుగుతుందని , అదేవిధంగా ఇంటర్మీడియట్ (జనరల్ ) ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.30 వరకు, ఐఐటి / ఎన్ ఈ ఈ టి ప్రవేశ పరీక్ష ఆరోజు మధ్యాహ్నం 3.00 గంటలో నుండి 4.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

**ప్రవేశపరీక్ష పై అవగాహన**

గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష పై అభ్యర్థులకు తల్లిదండ్రులకు హాల్ టికెట్ డౌన్లోడ్ సూచనలు ఇచ్చారు. 1. కాండిడేట్ లాగిన్ పై క్లిక్ చేయాలి. 2 లాగి అయిన తర్వాత , ఎడమవైపు మెనూలో ఉన్న హాల్ టికెట్ పై క్లిక్ చేయాలి. 3. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసి ప్రింట్ తీసుకోవాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాలు**

ఇంటర్మీడియట్ (జనరల్) మరియు ఐఐటి / ఎన్ ఈ ఈ టి పరీక్షలకు పరీక్ష కేంద్రాలు ఒకటేనని తెలిపారు. అభ్యర్థులు మరియు తల్లిదండ్రులు ఈ సమాచారాన్ని గమనించి నిర్ణీత తేదీ . సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సిందిగా తెలిపారు. ఇతర వివరాలకు దగ్గరలోని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీ సంప్రదించవచ్చు అని తెలిపారు.

# రాయవరం గ్రామంలో భూమి పరిశీలన

## - ఆక్రమణ తేలితే చర్యలకు సిద్ధం : తహశీల్దార్ కిరణ్‌కుమార్




**రాయవరంలో భూమిని పరిశీలిస్తున్న తహశీల్దార్ కిరణ్‌కుమార్**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల మండల పరిధిలోని రాయవరం గ్రామంలో ప్రభుత్వ భూమి స్థితిగతులపై రెవిన్యూ అధికారులు సమగ్ర పరిశీలన చేపట్టారు. రాయవరం గ్రామానికి చెందిన గాలి బ్రహ్మయ్య, కడియం సైదారావు లు నర్సరావుపేటలో జరిగిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో దాఖలు చేసిన అర్జీ ఆధారంగా విచారణ నిర్వహించారు. సంబంధిత ఫిర్యాదును తహశీల్దారు కిరణ్‌కుమార్, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది సంయుక్తంగా స్థల పరిశీలన చేపట్టారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 744, 46-బి, 387 తదితర భూభాగాలను రెవిన్యూ రికార్డులు, ఫీల్డ్ మ్యాపులు మరియు భూసర్వే వివరాల ఆధారంగా పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. భూమి హక్కులు, స్వరూపం, వినియోగ పరిస్థితులు తదితర అంశాలను నమోదు చేసి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పూర్తి విచారణ అనంతరం సంబంధిత భూములు ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో నమోదై ఉన్నట్లు నిర్ధారణ అయిన పక్షంలో, ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై భూ ఆక్రమణ నియంత్రణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు స్పష్టం చేశారు.

# ప్రయోజకులైతే సంతోషించేది తల్లిదండ్రులే



## - కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

## - కెయూ లో ప్రాంగణ ఎంపికలు

**కృష్ణా విశ్వవిద్యాలయం: మచిలీపట్నం ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**

విద్యార్థులు చదువు పూర్తి చేసిన తర్వాత మంచి ఉద్యోగం సాధించి బయటకు వెళితే ముందు సంతోషించేది మీ తల్లిదండ్రులే అనే విషయాన్ని గుర్తించి ముందడుగు వేయాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ఉద్బోధించారు. గురువారం హెటిరో డ్రగ్స్ కంపెనీ సౌజన్యం తో కృష్ణా విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ , ట్రైనింగ్ విభాగం చేపట్టిన ప్రాంగణ ఎంపికలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ఫార్మా రంగానికి కేంద్రంగా మారిందని, నైపుణ్యం కలిగి ఉంటే ఉద్యోగం ఖచ్చితంగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త ఆచార్య వైకె సుందరకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కిషోర్, హెటిరో డ్రగ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో 46 మంది ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ విద్యార్థులు ఎంపికయ్యారు.

# దాసరి బుచ్చయ్య గారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని

## కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన..గురజాల శాసనసభ్యులు



ఫిబ్రవరి 26. పిడుగురాళ్ల .(లక్ష్యం న్యూస్) పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం జులకల్లు గ్రామంలో ఎన్డీఏ కూటమి కార్యకర్త దాసరి బుచ్చయ్య ఈరోజు ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది.ఈ విషయంపై గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు దాసరి బుచ్చయ్య గారి మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి..వారి కుటుంబ సభ్యులకు గురజాల శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు 15వేల రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్,పిడుగురాళ్ల మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, జూలకల్లు గ్రామ మాజీ సర్పంచ్ మరియు తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు నంద్యాల వెంకటేశ్వరరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ లంజేపల్లి కొండలు, మాజీ సర్పంచ్ నర్రా సాంబశివరావుజనసేన పార్టీ జూలకల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు చదలవాడ నాగేశ్వరరావుమహంకాళి శ్రీను,దామరచర్ల వాసు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరరావు,షేక్ మస్తాన్,సిద్ధబత్తుని హరినాథ్,కోరముట్ల ఆంజనేయులు,యడ్లపల్లి శివ నారాయణ,దాసరి ఆంజనేయులు,దాసరి శ్రీను తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ...! తమ కుమార్తె ఆయేషా మీరా హత్య పై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణ జరిపించండి: అయేషా మీరా తల్లిదండ్రులు వేడుకోలు

**- న్యాయాన్ని,సత్యాన్ని,ధర్మాన్ని,దర్యాప్తు సంస్థలు సమాధి చేశాయి: శంషాద్ బేగం ఆరోపణ**

**- దర్యాప్తు సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తెనాలి పట్టణ ప్రజానీకం**

**- నేడు చెంచుపేట ఈద్గాలో అయేషా మీరా అవశేషాలు ఖననం**

**తెనాలి ఫిబ్రవరి 26( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెనాలి బి-ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసును సిబిఐ దర్యాప్తు సంస్థ న్యాయం,సత్యం, ధర్మాన్ని సమాధి చేశాయని, ఆయేషా మీరా తల్లిదండ్రులు, ఇక్బాల్, శంషాద్ బేగం ఆరోపించారు. తాము 18 ఏళ్లుగా న్యాయం కోసం పోరాడుతున్నామని, దేశ అత్యున్నత సిబిఐ దర్యాప్తు సంస్థ తమ కుమార్తె హత్య కేసును భూస్థాపితం చేయడం, దేశ ప్రజలు సిగ్గుతో తలదించుకునే విషయమని, సిబిఐ దర్యాప్తు సంస్థ, చెత్త సంస్థని, ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,లు ఈ కేసును హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ విచారణ జరిపించాలని, కోరారు. ఈ కేసులోని సాక్ష్యాలను,తారుమారు చేయడం, చట్టానికి దొరక్కుండా చేసిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోరారు .తాము ఆరోపించిన వ్యక్తులను, జ్యుడీషియల్ అధికారాలతో కస్టడీలోకి తీసుకుని, విచారిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయనే ఆశ తమకు ఉందని, అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మాత్రమే చేయగలుగుతారని,వారు చేతులు జోడించి వేడుకుంటున్నారు. కాగా ఆయేషా మీరా హత్య కేసులో నిజాలను నిగ్గు తేల్చలేని, దర్యాప్తు సంస్థలపై తెనాలి పట్టణ ప్రజానీకం తీవ్ర ఆగ్రహ ఆవేశాలు వ్యక్తం చేస్తున్నారు. సిబిఐ దర్యాప్తు సంస్థను తప్పు పడుతున్నారు. ఆయేషా మీరా








అవశేషాలను, ఆరేళ్ల క్రితం తెనాలి ఈద్గా మైదానంలో సిబిఐ తవ్వి తీసుకువెళ్లింది.కోర్టు ఆదేశాల మేరకు నేడు శుక్రవారం ప్రత్యేక బాక్సుల్లో భద్రపరచి, పటిష్ట బందోబస్తు నడుమ తెనాలి చెంచుపేట లోని ఈద్గా వద్దకు చేర్చి, ముస్లీం మత పెద్దల సూచనలతో వీడియో చిత్రీకరణ ద్వారా,ఖననం చేయనున్నారని, శంషాద్ బేగం తెలిపారు.

# ఇంటర్ ఎగ్జామ్స్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ








**చీరాల ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్:**

స్థానిక వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 322 మందిని కేటాయించగా విద్యార్థుల హాజరుపై కలెక్టర్ ఆరా తీశారు. ముగ్గురు గైర్హాజరైనట్లు కళాశాల ప్రధానాచార్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. పోలీసుల బందోబస్తు, భద్రత ఏర్పాట్లు, వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్ కాపీయింగ్ వంటివి జరగడానికి వీలులేదన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామనీ ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు

# జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం


జనసేన సభ్యత్వ నమోదును ప్రారంభించిన నాయకులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం మాచర్ల పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త భూసారామాంజనేయులు పాల్గొని సభ్యత్వాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కేవలం గుర్తింపు కార్డులకు మాత్రమే పరిమితం కాకుండా, కష్టపడి పనిచేసే జనసైనికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రధాన ఉద్దేశమని రామాంజనేయులు పేర్కొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు కింద చెల్లించాల్సిన రుసుముని కూడా 500 నుంచి 400 రూపాయలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తొలి సభ్యత్వం తీసుకున్న జనసేనాని 2 కోట్ల రూపాయల్ని పార్టీకి విరాళంగా ప్రకటించారన్నారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత, ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని రామాంజనేయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు లాల్ కృష్ణ గౌడ్, సాంబశివరావు, మల్లయ్య, మదీన్, కృష్ణ బాబు, అంబటి నరసింహారావు, వినోద్, శ్రీహరి, ఫారుక్, సాయి, నరసింహారావు, తదితర జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# ఏపీలో 'నో హెల్మెట్ - నో ఫ్యూయల్'.. అసెంబ్లీలో బాపట్ల ఎమ్మెల్యే కీలక ప్రతిపాదన

**- ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయం సీఎం చంద్రబాబు దార్శనికతకు ఎమ్మెల్యే ప్రశంసలు**

**- యూపీ తరహాలో కఠిన నిబంధనలు అమలు చేయాలని విన్నపం**

**-ద్విచక్ర వాహనదారుల భద్రతపై అసెంబ్లీలో గళమెత్తిన నరేంద్ర వర్మ రాజు**

**అమరావతి, ఫిబ్రవరి 26 లక్ష్యం ప్రతినిధి :**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అసెంబ్లీ వేదికగా ఒక వినూత్న ప్రతిపాదన చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో ప్రజల ప్రాణాలకు అత్యంత విలువ ఉందని పేర్కొన్న ఆయన, ఉత్తరప్రదేశ్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా 'నో హెల్మెట్ – నో ఫ్యూయల్' (హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు) నిబంధనను అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ ; ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తారు. సురక్షిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా మౌలిక వసతులతో పాటు పౌరుల ప్రాణ రక్షణ కోసం వినూత్న చట్టాలు తీసుకురావడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు" అని ఎమ్మెల్యే కొనియాడారు.

## సిటీకి నేటి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**మచిలీపట్నం ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ లోని చనిపోయినటువంటి చిటికినేటి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గారు శ్రీ గోపు సత్యనారాయణ మరియు,ాూజా అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్ కలిసి కో ఆపరేటివ్ బ్యాంకు తరుపున 10,000/- నగదును మట్టి ఖర్చుల నిమిత్తము కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, ఏదైనా రైతుల కుటుంబాలకు ఇలాంటి సమస్యలు వస్తే మన కో ఆపరేటివ్ బ్యాంకు లోన్ సభ్యులకు తోడుగా నిలుస్తుందని చెప్పారు,ఈ కార్యక్రమంలో,ాూజా అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, గోపు సత్యనారాయణ,గోపు వెంకటరావు,ాూజా సెక్రటరీ అడపాల శ్రీనివాసరావు, జొన్నల నాగ మల్లేశ్వరరావు, సిదిరెడ్డి పాండురంగారావు, అల్లం వెంకటేశ్వరరావు, చిటికినేటి నాగరాజు, గోపు కనక పెద్దిరాజులు , బొల్లిశెట్టి రంగా, వీర శ్రీనివాసరావు, వీర అలీ బాబు, చిటికినేటి అయ్యప్ప పాల్గొన్నారు

# తప్పులు లేని మ్యుటేషన్ చేయడమే లక్ష్యం




గుంటూరు, ఫిబ్రవరి 26 : తప్పులు లేని మ్యుటేషన్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. రెవెన్యూ అధికారుల సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ ఒకటికి రెండు సార్లు పరిశీలించి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్ అనే అంశం రెవెన్యూ శాఖకు ప్రాథమిక విధి అన్నారు. ఎటువంటి తప్పులు దొర్లినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ జరుగుతోందని, ప్రజల్లో సానుకూల దృక్పథం రావాలని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకాలలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. ప్రజల సానుకూల దృక్పథం కనీసం 80 శాతం వరకు పెరగాలని స్పష్టం చేశారు. ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తించే తీరు కూడా ప్రభావితం చేస్తుందని గమనించాలని అన్నారు. అధికారులు కష్టపడుతున్నారని, అదే సమయంలో సిబ్బంది ప్రవర్తన పట్ల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విధులు నిర్వహణ పట్ల అలసత్వం వద్దని స్పష్టం చేశారు. అలసత్వాన్ని గమనిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో రీ సర్వే సమయంలో చేపడుతున్న ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. 9 (2) నోటీస్ జారీ చేయాలని, పిర్యాదులపై విధిగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఆదేశించారు. రీ సర్వే జరగని మండలాల నుండి రీ సర్వే జరుగుతున్న మండలాలకు సర్వేయర్ లను డిప్యూటేషన్ వేయాలని సూచించారు. కోర్టు కేసులు ఉంటే తక్షణం స్పందించాలని, కేసు పూర్వాపరాలు పూర్తిగా అధ్యయనం చేయాలని, పూర్తి ఆధారాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఆర్జీలు నిర్దేశిత సమయంలోనే పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ 8 వేల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. పుస్తకాలు ముద్రణలో ఉన్నాయని, పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. 35 గ్రామాల్లో నాలుగవ దశ రీ సర్వే జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ - 6 ఆదర్శ గ్రామాలు



**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్:**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన వివరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామం పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆదర్శ గ్రామాల పథకాన్ని ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయాలన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆ గ్రామాలలో నూరు శాతం సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పొందితే ఆదర్శ గ్రామంగా ప్రకటించాలన్నారు.

**బాపట్ల నియోజకవర్గం:** కింద పిట్టలవానిపాలెం మండలం పిట్టలవానిపాలెం గ్రామంలో 12,036 గృహాలకు సూర్యఘర్ వర్తింపచేయాలన్నారు.

**చీరాల నియోజకవర్గం:** కింద వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో 16,931 గృహాలకు సూర్యఘర్ వర్తింపచేయాలన్నారు.

**పర్చూరు నియోజకవర్గం:** కింద కారంచేడు మండలం కారంచేడు గ్రామంలో 11,667 గృహాలకు అందించాలన్నారు.

**రేపల్లె నియోజకవర్గం:** చెరుకుపల్లి మండలం కనగాల గ్రామంలో 7,192 గృహాలు,

**వేమూరు నియోజకవర్గం** చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో 8,300 గృహాలకు సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఆ గ్రామానికి కేంద్రం నుంచి రూ.ఒక కోటి నిధులు వస్తాయన్నారు. సంపూర్ణంగా ఆదర్శ గ్రామాలను చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. అద్దంకి నియోజక వర్గం: కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలోనూ 8,279 గృహాలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని వర్తింప చేసి ప్రజలకు సౌర విద్యుత్ వెలుగులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సి పి డి సి ఎల్ ఎస్ఈ ఆంజనేయులు, ప్రకాశం డిప్యూటీ సీఈవో బాలమ్మ, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, విద్యుత్ శాఖ డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సీఈఆర్టీ బుక్ పై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్:

ఎన్‌సీఈఆర్టీ 8వ తరగతి పాఠ్య పుస్తకంలో అవినీతి గురించి ఓ అంశం చేర్చింది. అయితే, న్యాయవ్యవస్థ గురించి గతంలో మాజీ సీజేఐ చేసిన వ్యాఖ్యలను ఉటంకించడం గమనార్హం. దీనిపై తీవ్ర దుమారం రేగుతోంది. అసలు రాజకీయాలే అవినీతిక కేరాఫ్ అడ్రస్ అని, అలాంటప్పుడు వాటి గురించి ఎందుకు పుస్తకంలో పేర్కొనలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం సుప్రీంకోర్టు దృష్టికి రాగా.. సీజేఐ కూడా తీవ్రంగా స్పందించారు. ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఎనిమిదో తరగతి సిలబస్‌లో న్యాయవ్యవస్థలో అవినీతి ' ఓ పాఠ్యాంశంగా ప్రవేశపెట్టడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. జాతీయ విద్య పరిశోధన శిక్షణ సంస్థ తీరుపై సుప్రీంకోర్టు మండిపడింది. ఇది అందర్నీ కలవరానికి గురిచేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిస్థకు భంగం కలిగించే చర్యలను సహించబోమని తేల్చిచెప్పింది. న్యాయస్థానం ఏ సంస్థను, ఏ వ్యక్తిని కించపరచడానికి అనుమతించదని, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. కొన్ని రోజులు ఆగితే దీనిపై సుమోటోగా విచారణ చేపడతామని పేర్కొన్నారు. ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ తీసుకొచ్చారు. ఎన్సీఆర్టీ 8వ తరగతిలో న్యాయవ్యవస్థలో అవినీతి గురించి బోధిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం నుంచి స్పందన వచ్చింది.సుప్రీంకోర్టు స్పందన నేపథ్యంలో పాఠ్య పుస్తకం నుంచి ఈ అంశాన్ని ఎన్సీఈఆర్టీ తొలగించనున్నట్టు ఉన్నతస్థాయి ప్రభుత్వ వర్గాలు బుధవారం వెల్లడించాయి. “దీనిని చేర్చి ఉండకూడదు.. అటువంటి అంశాలను హైలైట్ చేయడం సముచితం కాదు.. బదులుగా స్ఫూర్తిదాయకమైన విషయాలు పొందుపరిచి ఉండాల్సింది” కేంద్ర ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.. న్యాయవ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తన ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని, ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ జులై 2025లో చేసిన వ్యాఖ్యలను పాఠ్యాంశంలో ప్రస్తావించారు. “ప్రజలకు విశ్వాసం కల్పించడానికి పారదర్శకత, జవాబుదారీతనం ప్రజాస్వామ్య ధర్మాలు” అని ఆయన అన్న వ్యాఖ్యలను పుస్తకంలో ఉటంకించారు. సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసిన కొద్దిసేపటికే ప్రభుత్వ వర్గాలు ఈ అంశంపై స్పందించాయి.‘ఎన్సీఆర్టీ 8వ తరగతి పాఠ్య పుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతి అనే అంశాన్ని పాఠంగా జోడించింది. మరి మంత్రులు, ప్రజా సేవకులు,దర్యాప్తు సంస్థలు సహా రాజకీయ నాయకులు భారీ అవినీతి సంగతి ఏంటి? వాటిని ఎందుకు పక్కనబెట్టాలి’ అని కపిల్ సిబల్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే, కాగా, కొద్ది రోజుల కిందట 2016 నుంచి 2025 మధ్య సుప్రీంకోర్టు, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తులపై సుప్రీంకోర్టుకు 7,520 ఫిర్యాదు అందినట్టు న్యాయశాఖ నివేదిక విడుదల చేయడం గమనార్హం. దీనిపై సీనియర్ అభిషేక్ మను సింఘ్వీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇతర రంగాల్లో అవినీతిని పక్కనబెట్టి కేవలం న్యాయవ్యవస్థనే వేలెత్తి చూపుతున్నారని మండిపడ్డారు.పాఠశాల స్థాయిలో విద్యలో పిల్లలకు విద్యావంతులను చేయాల్సింది పోయి ఇలాంటి సంక్లిష్టమై అంశాలను చేర్చడం ఏంటి? అని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ప్రశ్నించారు. ఎనిమిదో తరగతిలో, విద్యార్థులకు పాలనా విభాగాలు, వాటి విధులను పరిచయం చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన అన్నారు.

# బాలీవుడ్ వర్సెస్ టాలీవుడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్:

సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ లను సాధించిన హీరోకి క్రేజ్ భారీ రేంజ్ లో మార్కెట్ ఉంటుంది. వాళ్ల నుంచి వచ్చిన సినిమాలను ప్రేక్షకులు అలరించడమే కాకుండా వాళ్ళు కనిపిస్తే చాలు వాళ్ళతో ఫోటోలు దిగడానికి కూడా ఎగబడిపోతుంటారు. ఇక ఇలాంటి క్రమంలోనే మన హీరోలు గత 10 సంవత్సరాల క్రితం వరకు తెలుగు సినిమాలకే పరిమితమయ్యారు. కానీ ఎప్పుడైతే బాహుబలి సినిమా వచ్చిందో అప్పటినుంచి పాన్ ఇండియా స్థాయిలో మన హీరోలు సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు? ఇక ఇప్పటివరకు మన హీరోలు టాప్ లో ఉండాలనే ఆలోచిస్తున్నారు. కానీ బాలీవుడ్ హీరో అయిన రణ్వీర్ సింగ్ దూరంధర్ సినిమాతో సైతం 1000 కోట్ల మార్కెట్ ను దాటేశాడు. కాబట్టి బాలీవుడ్ హీరోలు మరోసారి ఊపందుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాంటి సందర్భంలో వారిని తక్కువ అంచనా వేసి చూడకూడదు.మన ప్రయత్నంలో మనం ఉండాలి అలాగే వాళ్ళ కంటే బెటర్ సినిమాలను చేసి సూపర్ హిట్లను సాధించడానికి తీవ్రమైన కృషి చేయాలి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కూడా మళ్లీ మన హీరోలు బీట్ చేసి వాళ్ళ ముందుకు దూసుకెళ్లే ప్రమాదం కూడా ఉంది?కాబట్టి ప్రతి విషయంలో మన వాళ్ళు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే మంచిదని మరి కొంతమంది సినిమా మేధావులు సైతం మన హీరోలను, దర్శకులను హెచ్చరిస్తున్నారు.ఇక ఇలాంటి క్రమంలోనే వీళ్ళు ఎలాంటి సక్సెస్ ను సాధిస్తారు. తద్వారా వీళ్ళకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ అవుతుందా? లేదా అనేది తెలియాలంటే మాత్రం మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే?ఖాన్ త్రయం పని అయిపోయినప్పటికి నెక్స్ట్ జనరేషన్ బాలీవుడ్ హీరోలందరు కూడా మంచి కాన్సెప్ట్ లను ఎంచుకొని సినిమాలు చేస్తున్నారు.కాబట్టి మన హీరోలు సైతం చాలా చాకచక్యంగా వ్యవహరిస్తూ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తూ తెలుగు ఇండస్ట్రీ స్థాయిని పెంచాల్సిన పరిస్థితి అయితే ఏర్పడింది? ఇక ఏది ఏమైనా కూడా ఇండియాలో ఇప్పుడున్న స్టార్ డైరెక్టర్లందరు మన హీరోల వైపే మొగ్గుచూపుతున్నారు. మన వాళ్ళతో సినిమాలను చేస్తే వాళ్లకు కూడా గొప్ప పేరు వస్తుందని ఆలోచిస్తున్నారు

## తాకట్టులో బంగారం విడిపిస్తామంటూ మోసం




హైదరాబాద్, ఫిబ్రవరి 26 లక్ష్యం న్యూస్:

వివిధ అవసరాల నిమిత్తం కొంతమంది బంగారం తాకట్టుపెట్టి రుణం తీసుకుంటారు. అయితే ఆ తర్వాత సరైన ఆదాయం లేకపోవడంతో ఈ రుణం పై వడ్డీ పెరుగుతుంది. ఈ సమయంలో బంగారం తీసుకోవడానికి అవకాశం ఉండదు. అయితే కొందరు తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపిస్తాం అంటూ ఇటీవల ప్రకటనలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ ప్రకటనలు పోస్టర్ల రూపంలో మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా కనిపిస్తూ ఉన్నాయి. అయితే కొందరు వీటికి అట్రాక్ట్ అయి మోసపోయిన సంఘటనలు ఉన్నాయి. తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తా అంటూ వ్యక్తుల వివరాలు పూర్తిగా తెలుసుకొని వారి బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు కొల్లగొడుతుంటారు. అసలు ఈ మోసం ఎలా ఉంటుందంటే?బంగారం పై రుణం లేదా బ్యాంకు నుంచి రుణం తీసుకున్న వారు.. దీని నుంచి విముక్తి పొందాలని కోరుతూ ఉంటారు. దీనిని అదును చేసుకున్న కొందరు తక్కువ వడ్డీకే కొత్తలోని ఇస్తాం అంటూ ప్రచారం చేస్తారు. అయితే ఒకవేళ ఈ ప్రకటనలకు స్పందిస్తే మోసం చేసేవారు ముందుగా తాకట్టు రసీదు, ఆధార్, ఫోటోలు పంపాలని కోరుతాడు. ఆ వివరాలు వచ్చిన తర్వాత నకిలీ ఒప్పందాన్ని చేసుకుంటారు. ఆ తర్వాత లోన్ ఆఫర్ లెటర్లు పంపిస్తారు. కానీ చివరికి అదేమీ ఇవ్వకుండా మొహం చాటేసి కనిపించకుండా పోతారు.ప్రధానంగా ఇలాంటి వాటిలో నాలుగు రకాల మోసాలు ఉంటాయి. వీటిలో మొదటిది ముందస్తు ఫీజు బస్సులు చేయడం. బంగారం విడిపిస్తామని చెప్పిన వారు ప్రాసెసింగ్ ఫీజు పేరిట ముందస్తుగా డబ్బులు వసూలు చేస్తారు. ఇందులో ఇన్సూరెన్స్, స్టాంపు చార్జీలు అంటూ అదనంగా వసూలు చేస్తారు. రెండోది బంగారం తీసుకుని పారిపోవడం వంటివి కూడా ఉంటాయి. కొందరు గ్యాంగ్ గా ఏర్పడి ఫ్రీ ప్లాన్ తో రెడీగా ఉంటారు. ముందుగా వీరిలో ఒకరు బ్యాంకుకు వెళ్లి బంగారం తీసుకొస్తామంటూ వస్తారు. ఆ తర్వాత బాధితులతో అధికార పత్రం పై సైన్ చేయించుకుంటారు. బంగారం తీసుకున్న తర్వాత ఒక్కసారిగా అదృశ్యం అవుతారు.అలాగే తాకట్టులో ఉన్న ఫైనాన్స్ కంపెనీ తమకు బాగా పరిచయం ఉందని.. సెటిల్మెంట్ చేస్తామని బాధితులను నమ్మిస్తారు. ఇందులో భాగంగా బాధితులను తిప్పుకుంటూ వారి చేత ఖర్చులు చేయిస్తారు. చివరికి బంగారం మాత్రం తాకట్టు లోనే ఉంటుంది. చివరగా తాకట్టు పెట్టిన వారి సమాచారం సేకరించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తారు. ఇందులో ఆధార్, పాన్, తాకట్టుకు సంబంధించిన రసీదులను తీసుకొని మరోచోట లోన్ పొందుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా గ్రామీణ, పట్టణాల్లో కనిపిస్తాయి. అప్పుల బాధతో ఉన్నవారు వాటి నుంచి త్వరగా బయటపడేందుకు బాధితులు చెప్పే ప్రతి మాట వింటూ ఉంటారు. అందువల్ల ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య తొలి హైటెక్ హైవే

హైదరాబాద్, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:

తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే వారికి గుడ్‌న్యూస్. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విశాఖ వెళ్లే వాహనదారులు ఎగిరిగంతేసే వార్త. ఎందుకంటే త్వరలోనే మరో కొత్త హైవే అందుబాటులోకి రానుంది. ఖమ్మం-దేవరపల్లి మధ్య హైటెక్ హంగులతో నిర్మించిన హైవేను మే నెలలో ప్రారంభించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ ఏర్పాట్లు చేస్తోంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే హైదరాబాద్-విశాక 56 కి.మీ దూరం తగ్గనుంది.తెలంగాణ-ఏపీ మధ్య ప్రయాణాలు సాగించేవారికి గుడ్‌న్యూస్. త్వరలోనే మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-శ్రీశైలం నేషనల్ హైవేలపై రాకపోకలు సాగిస్తున్నారు. ఈ హైవేలపై రద్దీ పెరగటంతో తెలుగు రాష్ట్రాలను కలుపుతూ మరో హైవేను నిర్మించారు. ఖమ్మం-ఏపీలోని దేవరపల్లి మధ్య నిర్మించిన మొదటి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే త్వరలోనే వాహనదారులకు అందుబాటులోకి రానుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హైటెక్ హంగులతో నాలుగు వరుసలుగా ఈ రోడ్డు రెడీ అవుతోంది.తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం అనేక గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేలు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో మొదటిదిగా.. తెలంగాణలోని ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు 162.04 కి.మీ. పొడవున చేపట్టిన ఈ రహదారికి ఎన్‌హెచ్‌ఏఐ తుదిమెరుగులు దిద్దుకుంటోంది. హైదరాబాద్ నగరం నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే ప్రస్తుతం ఎన్‌హెచ్ 65పై సూర్యాపేట, విజయవాడల మీదుగా 676 కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ కొత్త హైవే అందుబాటులోకి వస్తే 56 కి.మీ తగ్గనుంది. ఖమ్మం సమీపంలోని తల్లంపాడు నుంచి ఏపీలోని ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మీదుగా దేవరపల్లి వరకు ఈ రోడ్డును నిర్మిస్తుండగా.. ఎన్‌హెచ్-365బీజీగా ఈ రహదారికి నంబరును కేటాయించారు.ఇక ఈ హైవే హైటెక్ హంగులతో రూపుదిద్దుకుంటోంది. సీసీ కెమెరాలు, సోలార్ ప్యానళ్లు, సమాచారాన్ని అందించే క్యూఆర్ కోడ్‌లు, అత్యాధునిక రవాణా నిర్వహణ వ్యవస్థ, ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్స్ వంటివి ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరానికే టోల్ వసూళ్లు చేయనున్నారు. పరిమిత సంఖ్యలో అంటే 19 చోట్ల మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. దానికి తోడు ప్రతి 50 కి.మీ రోడ్డుకు రెండు వైపులా దాదాపు 5 ఎకరాల్లో స్థలంలో వాహనదారులు సేదతీరేందుకు ప్రత్యేక స్థలం కేటాయించారు. ఇందులో హోటళ్లు, రెస్టారెంట్లు, టాయిలెట్స్, పెట్రోల్ బంకులు వంటి సౌకర్యాలు ఉంటాయి. హైవేపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయటం ద్వారా మీరున్న లొకేషన్, దగ్గర్లోనే పోలీస్ స్టేషన్లు, పెట్రోల్ బంకులు, హాస్పిటల్స్ వంటి సమాచారం తెలుసుకోవచ్చు.ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఒక్కటి కూడా లేదు. ఖమ్మం దేవరపల్లి హైవే అందుబాటులోకి వస్తే ఇదే మొదటిది అవుతుంది. ఈ రహదారిని ఈ ఏడాది మేలో ప్రారంభించడానికి ఎన్‌హెచ్‌ఏఐ ఏర్పాట్లు చేస్తోంది.

# విజయం వెనుక రహస్యం...

కరీంనగర్, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విజయ పరంపర వెనుక ఒక బలమైన దైవ రహస్యం ఉంది. కరీంనగర్ కంచుకోటలో మహాశక్తి కొలువు తీర్చినా, భాగ్యనగర నడిబొడ్డున భాగ్యలక్ష్మి అమ్మవారి చెంత మోకరిల్లినా.. ఆయన వేసే ప్రతి అడుగు ఒక గెలుపు పిలుపుగా మారుతోంది. కార్పొరేటర్ స్థాయి నుండి నేడు కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయి వరకు ఎదిగిన సంజయ్ ప్రస్థానంలో, ‘భాగ్యలక్ష్మి అమ్మవారే’ తన విజయలక్ష్మి అని ఆయన ప్రగాఢ నమ్మకం. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ ‘హిందూ హృదయ సామ్రాట్’ సెంటిమెంట్ వెనుక ఉన్న ఆసక్తికరమైన ఆధ్యాత్మిక ప్రయాణంపై ప్రత్యేక కథనం..బండి సంజయ్ రాజకీయ ప్రయాణం కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగింది అంటే, దానికి ఆయన పోరాట పటిమతో పాటు అమ్మవారిపై ఆయనకున్న అచంచలమైన విశ్వాసం కూడా ఒక కారణం.కార్పొరేటర్‌గా ఉన్న కాలంలోనే కరీంనగర్‌లో మహాశక్తి ఆలయ నిర్మాణానికి సంకల్పించడం ఆయన ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం. ఎంపీగా బాధ్యతలు చేపట్టాక ఆ సంకల్పాన్ని పూర్తి చేసి, ప్రతి ఏటా శక్తి మాల ధరించి అమ్మవారి సేవలో తరించడం ఆయనకు ఒక ఆనవాయితీగా మారింది.హైదరాబాద్‌లోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారు బండి సంజయ్ పాలిట విజయలక్ష్మిగా నిలిచారు.ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు అమ్మవారిని దర్శించుకోవడం. కీలకమైన రాజకీయ నిర్ణయాలు లేదా పోరాటాల సమయంలో ఉదాహరణకు జీహెచ్ఎంసీ ఎన్నికలు, ప్రజా సంగ్రామ యాత్ర భాగ్యలక్ష్మి ఆలయం నుండే అడుగులు వేశాడు. వరుస విజయాలు రెండు సార్లు ఎంపీగా, జీహెచ్ఎంసీలో పార్టీ బలోపేతం ఈ నమ్మకాన్ని మరింత బలపరిచాయి.తెలంగాణలో బీజేపీ అధికారం చేపడితే భాగ్యలక్ష్మి ఆలయాన్ని స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దుతామన్న ఆయన ప్రకటన కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ఈ ఆలయ అభివృద్ధిని ఆయన ఒక ప్రతిష్ఠాత్మక అంశంగా భావిస్తున్నారు.ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం ఆయన నాయకత్వానికి మరో నిదర్శనం. గెలుపు అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కౌన్సిలర్లతో కలిసి భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా, తన విజయాలన్నీ అమ్మవారికే అంకితమని ఆయన మరోసారి చాటిచెప్పారు.రాజకీయాల్లో వ్యూహాలు ఎంత ముఖ్యమో, దైవబలం కూడా అంతే అవసరమని నమ్మే నాయకుల్లో బండి సంజయ్ ముందు వరుసలో ఉంటారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

# బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం

హైదరాబాద్, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ప్రస్తుతం ఆసక్తికరమైన మలుపు తిరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరాటాలు ప్రజాక్షేత్రంలో హోరెత్తుతుంటే, ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం పాటిస్తోందనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ప్రధాన పోటీ తమ మధ్యే అన్నట్లుగా కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు వీధి పోరాటాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. కామారెడ్డిలో మొదలైన నిరసన జ్వాలలు క్రమంగా రాష్ట్రమంతటా విస్తరించడం చూస్తుంటే.. ప్రజల్లో ఇతర ప్రత్యామ్నాయం లేదనే భావన కలిగించడం ఈ రెండు పార్టీల ఉమ్మడి ఎత్తుగడగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయి సమస్యలపై ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ వార్తల్లో నిలుస్తుండటంతో రాజకీయం అంతా వారి చుట్టూనే తిరుగుతోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినాయకత్వం ప్రస్తుతానికి కొంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నా, అది ముందస్తు వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు మళ్లకుండా ఉండేందుకు, అధికార పక్షం వైఫల్యాలను ఎండగట్టే సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిని గులాబీ దళం అనుసరిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్ళీ రేసులోకి రావాలని ప్లాన్ చేస్తోంది.కేవలం మౌనంగా ఉంటే ఇతర పార్టీల దూకుడు పెరిగి తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిని అధిగమించేందుకు త్వరలోనే పార్టీ అధిష్టానం నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభలు, పాదయాత్రలు లేదా ఇతర ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసే అవకాశం ఉంది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాడర్‌ను ఉత్తేజితం చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారంఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు కొంత హెచ్చరికగా మారాయి. కాంగ్రెస్ తన పట్టును నిరూపించుకోగా, బీజేపీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో పుంజుకుంది. ఈ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓటర్ల నాడిని పట్టుకోవడంలో ఎక్కడ విఫలమయ్యామనే అంశంపై ఇప్పటికే అంతర్గత సమీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక నేతలను




సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లడమే తదుపరి లక్ష్యంగా కనిపిస్తోంది.బీఆర్ఎస్ మళ్లీ తన ప్రాభవాన్ని చాటుకోవాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, నిర్మాణాత్మక పోరాటాలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాల అంశంపై మరోసారి గళం విప్పడం ద్వారా తెలంగాణ అస్తిత్వ కార్డును వాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ వైఫల్యాలను, బీజేపీ రాజకీయాలను ఒకేసారి టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షించే పార్టీ అనే నినాదంతో ముందుకు వెళ్తేనే తిరిగి ఆ రెండు పార్టీలకు ధీటైన పోటీ ఇచ్చే అవకాశం ఉంటుంది.

## క్షేత్రస్థాయిపై దృష్టి

హైదరాబాద్, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:

తెలంగాణ రాజకీయాల్లో పదిహేనేళ్ల పాటు తిరుగులేని శక్తిగా వెలిగిన భారత్ రాష్ట్ర సమితి ఇప్పుడు తిరిగి పూర్వ వైభవం కోసం నిశ్శబ్దంగా పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత కొంతకాలం మౌనంగా ఉన్న అధినేత కేసీఆర్, ఇప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సరికొత్త వ్యూహాలను అమలు చేయనున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కార్యకర్తల్లో నెలకొన్న నైరాశ్యాన్ని పోగొట్టడంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించారు. నియోజకవర్గాల వారీగా కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగిస్తూనే, ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ప్రత్యేక బృందాలను సిద్ధం చేశారు.రాజకీయాలు వేగంగా మారుతున్నా కేసీఆర్ ఏమాత్రం తొందరపడకుండా వ్యవహరిస్తున్నారు. వెళ్లే వారిని అడ్డుకోకుండా, మిగిలి ఉన్న నిబద్ధత గల నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పదవుల కోసం పార్టీ మారే వారితో పోలిస్తే, సిద్ధాంతం కోసం నిలబడే వారే పార్టీకి అసలైన బలమని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పెద్దపీట వేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తున్నారు. దీనికోసం ప్రతి మండలానికి ఒక ఇన్‌ఛార్జ్‌ను నియమించి కొత్త రక్తాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు.గతంలో తెలంగాణ సెంటిమెంట్ మీద ఎక్కువగా ఆధారపడిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రజా సమస్యల మీద గొంతు ఎత్తుతోంది. నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పెన్షన్ల పంపిణీలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను అస్త్రాలుగా మార్చుకుంటోంది. ప్రజల పక్షాన నిలబడి పోరాడటం ద్వారా కోల్పోయిన ప్రజాధారణను మళ్ళీ పొందవచ్చని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. శాసనసభలో కూడా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా వ్యూహకర్తలతో కలిసి నిరంతర చర్చలు జరుపుతున్నారు. ఓ వైపు తెలంగాణ సెంటిమెంట్ తో పాటు ప్రజా సమస్యలను కూడా ఎక్కువగా తెరపైకి తెచ్చి పోరాడాలని భావిస్తున్నారు.బయటకు పెద్దగా కనిపించకపోయినా, ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కేంద్రంగా కేసీఆర్ రాజకీయ చదరంగం నడుపుతున్నారు. ఎప్పుడు ఏ అడుగు వేయాలో తెలిసిన ఆయన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైనప్పుడు దాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒకప్పుడు ఉద్యమ నేతగా పార్టీని ఎలా నిర్మించారో, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పునర్నిర్మాణ బాధ్యతలు చేపట్టారు.సరైన సమయం చూసి బీఆర్ఎస్ పార్టీ మొత్తాన్ని ఒక్క సారి రీయాక్టివేట్ చేస్తారని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. గోదావరి జలాల పేరుతో బహిరంగసభలతో దీన్నిప్రారం భించాలనుకున్నా.. మున్సిపల్ ఎన్నికల కారణంగా వాయిదా వేశారు.

# విస్తరణ తలనొప్పికి దూరమే..

హైదరాబాద్, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ అధిష్టానం వద్ద ఆయన పరపతి గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. వరుస విజయాలు తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి మాటకు తిరుగులేని పరిస్థితి కనిపిస్తోంది.మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలతో పాటు పని చేయని వారిని తీసేసి కొత్త వారితో భర్తీ చేయాలన్న చర్చ కొంత కాలంగా జరుగుతోంది. అయితే ఇప్పుడున్న మంత్రులను కదిలించడం , కొత్తవారిని తీసుకోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తే ప్రమాదం ఉందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న టీమ్ తోనే సమన్వయం చేసుకుంటూ వెళ్లడం మేలని ఆయన ఆలోచనగా తెలుస్తోంది. అనవసరంగా కేబినెట్ ప్రక్షాళన చేసి అసంతృప్తికి తావివ్వడం కంటే పాలనపై దృష్టి పెట్టడమే ఉత్తమమని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు సమాచారం. కానీ ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. ఆశావహులు పలువురు తమ ప్రయత్నాలను ఢిల్లీ స్థాయి నుంచి చేసుకుంటున్నారు. మంత్రివర్గ విస్తరణ చేపడితే సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించడం రేవంత్ రెడ్డికి పెద్ద సవాలుగా మారనుంది. రెడ్డి సామాజిక వర్గంతో పాటు బీసీ, ఎస్సీ , మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆశావహుల జాబితా చాంతడంత ఉండటంతో ఎవరిని తీసుకున్నా మిగిలిన వారిలో అసహనం కలిగే అవకాశం ఉంది. ఈ కారణాల వల్ల రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడటం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై హైకమాండ్ నుండి రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ లభించినట్లు సమాచారం. ఎవరిని మంత్రిగా తీసుకోవాలి, ఎవరిని తొలగించాలి అనే నిర్ణయాధికారం ఆయనకే వదిలేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి తక్షణమే ఈ ప్రక్రియను చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదని ..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి వాళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బడ్జెట్ సమావేశాలు, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు వంటి కీలక రాజకీయ పరిణామాల తర్వాతే దీనిపై ఒక నిర్ణయం ఉండవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటి వరకు ప్రస్తుత మంత్రుల పనితీరును గమనించి ఆ తర్వాతే మార్పులు చేసే అవకాశం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి తన పట్టును మరింత పెంచుకోవడం పైనే దృష్టి సారించారు. ఆశావహుల్ని ఎలా ఎదురు చూస్తూ ఉండేలా చేయనున్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శుక్రవారం 27-2-2026

# అసెంబ్లీ వేదికగా రాజకీయ కురుక్షేత్రం

విజయవాడ, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ వేదికగా రాజకీయ కురుక్షేత్రం మొదలుకానుంది. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకగా తీసుకుని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు వ్యూహరచన చేసింది. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చిచ్చు రేపుతోంది. ఈ సున్నితమైన అంశంపై శాసనసభలో సుదీర్ఘ చర్చకు రంగం సిద్ధమైంది. కేవలం ఆరోపణలతో సరిపెట్టకుండా, ఆధారాలతో సహా వైసీపీ వైఫల్యాలను ఎండగట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుంది.వైసీపీ అధికారంలోకి రాగానే చేసిన నెయ్యి కల్తీ నుంచి అ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ఇచ్చిన నివేదికతో సహా ప్రస్తుతం విచారణ జరుపుతున్న ఏకసభ్య కమిషన్ వరకు ప్రతి అంశాన్ని ప్రభుత్వం సభ ముందు ఉంచనుంది. గత ప్రభుత్వ హయాంలో హిందూ ధర్మానికి, భక్తుల మనోభావాలకు జరిగిన ద్రోహాన్ని సాక్ష్యాధారాలతో నిరూపించడమే లక్ష్యంగా పాలకపక్షం అడుగులు వేస్తోంది. టెండర్ల ప్రక్రియలో జరిగిన లోపాలు, తక్కువ ధరకు నెయ్యి సరఫరా వెనుక ఉన్న మతలబులను బయటపెట్టడం ద్వారా ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తోంది. తప్పును ఒప్పుకోకుండా తిరిగి హెరిటేజ్ సంస్థపై, ముఖ్యమంత్రి కుటుంబంపై వైసీపీ చేస్తున్న ఎదురుదాడిని తిప్పికొట్టేందుకు అసెంబ్లీని సరైన వేదికగా ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చే ధైర్యం చేస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. సభలో చర్చ జరిగితే వాస్తవాలు బయటకు వస్తాయని, అది తమ రాజకీయ మనుగడకే ప్రమాదమని వారు ఆందోళన చెందుతున్నారు. శాసనసభకు గైర్హాజరై, శాసనమండలిలో మాత్రం నిరసనల పేరుతో కాలయాపన చేసి బయటకు వెళ్లిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చర్చలో పాల్గొంటే సమాధానం చెప్పుకోలేక, పాల్గొనకపోతే పారిపోయారన్న ముద్ర పడుతుందన్న సందిగ్ధంలో ఆ పార్టీ నేతలు ఉన్నారు.హిందూ ధర్మంపై దాడులు జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటే అది మరిన్ని అనర్థాలకు దారితీస్తుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని




చట్టపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని చూస్తోంది. అందుకే ఈ వారంలోనే శాసనసభతో పాటు శాసనమండలిలో కూడా దీనిపై చర్చను చేపట్టాలని నిర్ణయించింది. ప్రజలకు అసలు నిజాలు తెలిస్తేనే తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట పడుతుందని కూటమి నేతలు భావిస్తున్నారు. ప్రజలకు నిజాలు తెలియచేయడమే లక్ష్యంగా శాసనసభలో చర్చలు జరగనున్నాయి.

# హెరిటేజ్ నుంచి భారతికి పాకింది

ఒంగోలు ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
ఏపీలోఇప్పుడు నెయ్యి కల్తీ వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. అయితే పూర్తిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ఆత్మరక్షణలో పడింది. ఎదురుదాడికి దిగిన క్రమంలో అంబటి రాంబాబు ఎపిసోడ్ నడిచింది. నడిరోడ్డుపై సాక్షాత్ ముఖ్యమంత్రిని తిట్టడం అనేది సభ్య సమాజం హర్షించదు. అయితే రాజకీయాల్లో ఎదురుదాడి అనేది ముఖ్యం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఆత్మ రక్షణకు గాను ఇప్పుడు హెరిటేజ్ ను తెరపైకి తెచ్చింది. సాధారణంగా డైరీలు తమ ఉత్పత్తులను పెంచుకునేందుకుగాను.. ఇతర సంస్థలపై ఆధారపడతాయి. అలా ప్రముఖ డైరీ లన్నీ ఇందాపూర్ డైరీ నుంచి కొన్ని ఉత్పత్తులు పొందుతాయి. ఈ క్రమంలో హెరిటేజ్ కూడా ఆ జాబితాలో ఉంది. అయితే ఇందాపూర్ డైరీ అనేది హెరిటేజ్ సంస్థది అంటూ ప్రచారం మొదలుపెట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. శాసనమండలిలో దీనిపై చర్చకు పట్టు పట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ డిమాండ్ వచ్చిన మరుక్షణం శాసనసభలో చర్చకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. అయితే హెరిటేజ్ పై క్లారిటీ ఇస్తూనే.. వైసిపి హయాంలో భారతి సిమెంట్స్ వ్యవహారాన్ని బయటపెట్టేశారు సీఎం చంద్రబాబు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒకటి అనుకుంటే.. ఇప్పుడు మరొకటి బయటపడినట్లు అయింది.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అన్ని రకాల నిర్మాణాల్లో భారతి సిమెంట్స్ వాడారు అనేది ఇప్పుడు బయటకు వచ్చింది. హెరిటేజ్ పై చర్చించే క్రమంలో సీఎం చంద్రబాబు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వ శాఖల్లో ఎప్పుడూ హెరిటేజ్ ఉత్పత్తులను వాడలేదని తేల్చి చెప్పారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ నిర్మాణాల్లో భారతి సిమెంట్స్ వాడారని చెప్పుకొచ్చారు. అయితే ఇది ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. జగనన్న కాలనీల పేరుట గృహ నిర్మాణం చేపట్టారు. మరికొన్ని ప్రభుత్వ నిర్మాణాలు కూడా జరిగాయి. అయితే వీటి పనుల కోసం సిమెంట్ కొనేటప్పుడు తక్కువ ధర కోట్ చేసిన సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం తన అధికార బలంతో మార్కెట్ ధర కంటే ఎక్కువ రేటుకు తన సొంత కంపెనీ దగ్గరే సిమెంట్ కొనేలా ఒప్పందాలు చేసుకున్నట్లు ఆధారాలు బయట పెట్టింది కూటమి ప్రభుత్వం. తద్వారా అప్పటి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడటమే కాకుండా.. ఇతర సిమెంట్ కంపెనీలకు అన్యాయం జరిగిందనే వాదనను తెరపైకి తెస్తున్నారు టిడిపి నాయకులు.వైసిపి హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణంలో భారతి సిమెంట్స్ వాటా ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేసినట్లు ఇప్పుడు బయటపడింది. మిగిలిన సిమెంట్ కంపెనీల కంటే మూడు రెట్లు ఎక్కువగా ఆర్డర్లు ఇచ్చి.. తన సంస్థ వృద్ధిరేటును పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఇప్పుడు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రవృద్ధి రేటు కంటే తన సొంత కంపెనీ ఆస్తులు ఎలా పెరగాలనే దానిపై జగన్ దృష్టి పెట్టారని ప్రజల్లో చర్చ జరుగుతుంది. మరోవైపు ఈ కంపెనీకి సంబంధించిన సున్నపు గనుల లీజు వ్యవహారంలో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపణలు రావడంతో.. వాటిపై కూడా ప్రభుత్వం పూర్తిగా దృష్టి పెట్టింది. ఆ లీజులను రద్దు చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. అధికారులు రికార్డులను పూర్తిగా పరిశీలిస్తున్నారు.మద్యం కుంభకోణం లింకులు కూడా భారతి సిమెంట్స్ కు ఉన్నాయి. ఆ కంపెనీ డైరెక్టర్ గా ఉన్న బాలాజీ గోవిందప్ప మద్యం కుంభకోణంలో అరెస్టు అయ్యారు. కేవలం హెరిటేజ్ పై అవినీతి మరక అంటించేందుకు జగన్ ప్రయత్నాలు చేశారు. కానీ ఇప్పుడు ఏకంగా భారతి సిమెంట్స్ అవినీతి పుట్ట తవ్వేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమయింది. ఇప్పటికే వేట ప్రారంభించింది. నెయ్యి కల్తీ ఎపిసోడ్ ఒకవైపు ఉంటూనే.. భారతి సిమెంట్ ఎపిసోడ్ మొదలుకానుంది అన్నమాట.

# పెద్దిరెడ్డి ఫ్యామిలీ గుడ్ బై

తిరుపతి ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన లీడర్ గుడ్ బై చెబుతారా? వ్యూహాత్మకంగా సైలెన్స్ పాటిస్తున్నారా? అధినేత వైఖరి నచ్చడం లేదా? లేకుంటే కూటమి ప్రభుత్వం దూకుడు కారణమా? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఇంతకీ ఎవరో నేత అంటే చిత్తూరు జిల్లాకు చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన నేతగా ఉన్నారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మొన్నటి కూటమి ప్రభంజనాన్ని కూడా తట్టుకున్నారు. తాను ఒక్కడిని గెలవడమే కాదు తన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి ని తంబళ్లపల్లె నుంచి గెలిపించుకున్నారు. కుమారుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి రాజంపేట ఎంపీ గాను గెలిచారు. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో పెద్దిరెడ్డి ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఆ సాన్నిహిత్యం తోనే జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు పెద్దిరెడ్డి. గత దశాబ్ద కాలంగా బలమైన, తిరుగులేని నేతగా ఎదిగారు. పార్టీ తరఫున రాయలసీమ బాధ్యతలను జగన్మోహన్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి అప్పగించారు. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు దూకుడు ప్రదర్శించిన పెద్దిరెడ్డి ఫ్యామిలీ ఇప్పుడు క్రమేపి పార్టీ కార్యకర్తలకు దూరంగా ఉంటుంది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ కుటుంబం రాజీనామా చేయబోతోందా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో ప్రారంభం అయింది. ప్రస్తుతం ఆ ఫ్యామిలీ ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలు చూస్తుంటే మాత్రం పార్టీ మారుతారని బలమైన ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి ఫ్యామిలీతో పాటు వారి అనుచరుల వ్యాపారాలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. గతంలో పెద్దిరెడ్డి మాటే శాసనం అన్నట్టు ఉండేది. కానీ ఇప్పుడు పూర్తిగా సీన్ మారిపోయింది.మద్యం కుంభకోణంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో సుదీర్ఘకాలం రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. అటు తర్వాత పెద్దిరెడ్డి పై సైతం అనేక కేసులు తెరపైకి వచ్చాయి. ఈ పరిస్థితుల్లో దూకుడు కంటే మౌనం పాటించడమే మేలన్న నిర్ణయానికి పెద్దిరెడ్డి ఫ్యామిలీ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే చివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను సైతం నిర్వహించలేని పరిస్థితి ఆ ఫ్యామిలీది. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో జగన్ సైతం ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని వెతుక్కుంటున్నట్లు సమాచారం. అందుకే పెద్దిరెడ్డి తన దారి తాను చూసుకునే పనిలో ఉన్నారని లీకులు బయటకు వస్తున్నాయి. సాధారణంగా పెద్దిరెడ్డి లాంటి సీనియర్ నేత బయటకు వెళ్లిపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా నష్టం. కోలుకోలేని దెబ్బ కూడా. అయితే తనపై ఉన్న కేసుల ఒత్తిడి, వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా.. పెద్దిరెడ్డి కూటమి వైపు వెళ్తారా? లేకుంటే స్వతంత్రంగా వ్యవహరిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఏదో ఒక నిర్ణయం తీసుకుంటారు అనేది చిత్తూరు జిల్లా పొలిటికల్ వర్గాల్లో బలమైన చర్చ నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# బాలయ్య, నాగబాబులకు మంత్రి పదవులు..?

విజయవాడ, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
పొలిటికల్ గ్యాసిప్స్ అనేవి సర్వసాధారణం. ఎన్నికలతో పని లేకుండా ఇవి వినిపిస్తూనే ఉంటాయి. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ విషయంలో ఒక వార్త వైరల్ అవుతోంది. త్వరలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారు అన్నది ఈ వార్త సారాంశం. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వబోతున్నారనే వార్త పొలిటికల్ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. అదే జరిగితే నందమూరి అభిమానులకు శుభవార్త. అయితే అదే సమయంలో కొన్ని రకాల సమీకరణల దృష్ట్యా.. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వడం సాధ్యమేనా అనే చర్చ నడుస్తోంది.ఏపీ రాజకీయాలతో పాటు సినిమా రంగాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ నట వారసుడిగా తెరపైకి వచ్చారు బాలకృష్ణ. సినిమా రంగంలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రాజకీయాల్లోకి కూడా వచ్చారు. 2014 నవ్యాంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తొలిసారిగా హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారు. హిందూపురం అంటే నందమూరి కుటుంబానికి పెట్టని కోట. అటువంటి చోట హ్యాట్రిక్ విజయం సాధించారు నందమూరి బాలకృష్ణ. ముచ్చటగా మూడోసారి గెలిచేసరికి బాలకృష్ణ కు మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.తెలుగుదేశం పార్టీలో నందమూరి ఫ్యామిలీకి సరైన ప్రాధాన్యత లేకుండా పోయిందన్న విమర్శ రాజకీయ ప్రత్యర్థుల నుంచి వినిపిస్తూ ఉంటుంది. కానీ అటువంటిదేమీ పట్టించుకోరు నందమూరి బాలకృష్ణ. తన సినిమాలు తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా హిందూపురం నియోజకవర్గానికి మాత్రం దగ్గరగానే ఉంటారు. ఇటీవల బాలకృష్ణ భార్య వసుంధర దేవి సైతం తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తూ వస్తున్నారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని హిందూపురం నియోజకవర్గం ప్రజలతో పాటు నందమూరి కుటుంబాభిమానులు కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే క్యాబినెట్లో బాలకృష్ణ అల్లుడు నారా లోకేష్ మంత్రిగా ఉన్నారు. బావ చంద్రబాబు సీఎం గా ఉన్నారు. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తే రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తారన్న ఆలోచన చంద్రబాబులో ఉంది. ఇటువంటి నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తారా? అనేది ఒక అనుమానం.త్వరలో మెగా బ్రదర్ నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబును ఎమ్మెల్సీ చేశారు. విస్తరణలో ఆయనకు మంత్రి పదవి ఖాయం. అయితే మెగా కుటుంబంలో ఇద్దరికి ఇచ్చి.. నందమూరి కుటుంబంలో ఒకే ఒక్కడుగా ఉన్న బాలకృష్ణకు ఇవ్వకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని అంచనాలు ఉన్నాయి. పైగా నందమూరి కుటుంబాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదన్న విమర్శకు బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా చెక్ చెప్పవచ్చు. అందుకే ఈసారి మంత్రి పదవి బాలకృష్ణ కు ఖాయం అన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. వీలైనంత త్వరగా పెండింగ్ సినిమాలు పూర్తి చేసి.. రాజకీయంగా యాక్టివ్ కావాలని చూస్తున్నారు బాలకృష్ణ. మెగా ఫ్యామిలీతో పాటు నందమూరి కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. ఆ రెండు కుటుంబ అభిమానులతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు స్కెచ్ వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం.. ఒకరు మృతి

తిరుమలలక్ష్యం న్యూస్:
తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ద్విచక్రవాహనం అదుపు తప్పి పిట్టగోడను ఢీకొంది. ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాపడిన వ్యక్తిని స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. 30వ మలుపులో తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్ వెళుతుండగా ప్రమాదం జరిగింది. మురళి స్విమ్స్ అత్యవసర వార్డులో గాయపడి చికిత్స పొందుతున్నాడు. నటరాజన్ మృతి చెందాడు.

# గ్రేటర్ విశాఖపై గురి




విశాఖపట్టణం, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
సాధారణంగా ఉత్తరాంధ్ర అంటే తెలుగుదేశం పార్టీ అధిపత్యముంటుంది. ఒకటి రెండు సార్లు తప్పించి ఆ పార్టీదే హవా. విశాఖ నగరం గురించి చెప్పనవసరం లేదు. తెలుగుదేశం పార్టీకి ఆ నగరం కంచుకోట. కానీ ఒక విషయంలో మాత్రం తీరని లోటు. గ్రేటర్ విశాఖపట్నం మాత్రం ఆ పార్టీకి చిక్కలేదు. అప్పుడెప్పుడో ఐదేళ్లపాటు మాత్రం ఆ పార్టీ గ్రేటర్ విశాఖ ను ఏలింది. కానీ తరువాత మాత్రం చిక్కలేదు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని స్వాధీనం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిచి గ్రేటర్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. అయితే టిడిపి తో పాటు మిత్రపక్షాలైన జనసేన, బిజెపి సైతం విశాఖపట్నం పీఠాన్ని ఆశిస్తున్నాయి. ఆ దిశగా పావులు కదుపుతున్నాయి.రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ విశాఖపట్నం. 98 డివిజన్లతో గ్రేటర్ విశాఖ ఉంది. అయితే శివారు ప్రాంతాలను కలుపుతూ 150 డివిజన్లుగా మార్చాలన్న ఆలోచన ఉంది. ముఖ్యంగా భీమిలి, అనకాపల్లిలోని గ్రామీణ మండలాలను కూడా కలుపుతారని ఎప్పటినుంచో టాక్ ఉంది. ఇవన్నీ జీవీఎంసీలో కలిస్తే మరో 25 డివిజన్లు పెరుగుతాయి. జీవీఎంసీని 150 వార్డులుగా పెంచాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అయితే ఈ డివిజన్ల చేర్పుల ప్రక్రియ అంత ఈజీగా తేలేలా లేదు. మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.ఇటీవల అవిశ్వాసం పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని అందుకుంది టిడిపి. మరోసారి ఆ పదవిని చేజిక్కించుకోవడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు జీవీఎంసీ మేయర్ పీఠం కోసం కూటమిలో అప్పుడే చర్చ ప్రారంభం అయింది. విశాఖ తొలి మేయర్ పీఠం బిజెపి దక్కించుకుంది. 1987లో టిడిపి గెలిచింది. 1995, 2005,2007 లో వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 2021 లో జరిగిన ఎన్నికల్లో మాత్రం వైసిపి మేయర్ పిఠాన్ని దక్కించుకుంది. నాలుగేళ్లపాటు మేయర్ గా వైసీపీకి చెందిన హరి వెంకట కుమారి కొనసాగారు. గత ఏడాది ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీనివాస్ రావు మేయర్ అయ్యారు. ఏడాది మార్పుతో జీవీఎంసీ పాలకవర్గం పదవీకాలం పూర్తి కానుంది. విశాఖ నగరంలో యాదవ సామాజిక వర్గం అధికం. ఆ సామాజిక వర్గం వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక కోణంలోనే యాదవ వర్గానికి చెందిన హరి కుమారిని నియమించింది. అయితే ఇప్పుడు ఆమెను తొలగించి శ్రీనివాసరావు అయ్యారు మేయర్ గా. ఈసారి మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి మేయర్ పదవి కట్ట పెట్టాలన్న డిమాండ్ టిడిపి నుంచి వినిపిస్తోంది. ఇంకోవైపు కాపులు, మత్స్యకారులు, నాగవంశీయులు కూడా మేయర్ పీఠానికి పోటీ పడుతున్నారు.. జనసేన సైతం ఇక్కడ మేయర్ పీఠాన్ని ఆశిస్తోంది. బిజెపికి సైతం విశాఖ నగరంలో బలం ఉంది. దీంతో మేయర్ పదవిని రెండున్నర ఏళ్ల పాటు పంచాలని.. డిప్యూటీ మేయర్ పదవులను మూడు పార్టీలు సమానంగా పంచుకోవాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. చూడాలి గ్రేటర్ విషయంలో కూటమి ఎలా ముందుకు వెళ్తుందో..

# జగన్ టెంపుల్ రన్

కడప, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నందిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వివాదం నేపథ్యంలో జగన్ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.జగన్ ఈ కార్యక్రమంలో పూర్తిగా హిందూ సంప్రదాయ పద్ధతిలో పాల్గొన్నారు. పంచె కట్టుకుని, సాంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక హోమంలో జగన్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వేద పండితులు నిర్వహించిన క్రతువుల్లో ఆయన చురుగ్గా పాలుపంచుకున్నారు. స్వామివారికి జరిగిన అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు. ఈ పర్యటన కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, బలమైన రాజకీయ సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో జరుగుతున్న ప్రచారం వల్ల వైసీపీకి హిందూ వ్యతిరేక ముద్ర పడే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో జగన్ ఆలయ కార్యక్రమాల్లో, హోమాల్లో పాల్గొనడం ద్వారా తాను హిందూ సంప్రదాయాలను గౌరవిస్తాననే సందేశాన్ని ప్రజల్లోకి పంపే ప్రయత్నం చేస్తున్నారు.అధికారంలో లేని సమయంలో సొంత నియోజకవర్గంలో పర్యటించడం, ఇలాంటి బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్షేత్రస్థాయి నాయకులకు, కార్యకర్తలకు జగన్ ధైర్యాన్ని ఇస్తున్నారు. ప్రజల్లో మమేకమవ్వడం ద్వారా పార్టీ బలాన్ని నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఆలయ కార్యక్రమం ముగిసిన తర్వాత జగన్ భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయానికి చేరుకుని 'ప్రజా దర్బార్' నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకోవడం ద్వారా, ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఒకవైపు జగన్ ఆలయాల్లో పూజలు చేస్తుంటే, మరోవైపు అధికార పక్షం ఆయనపై విమర్శలు ఎక్కుపెడుతూనే ఉంది. ముఖ్యంగా తిరుమల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చల నేపథ్యంలో, కేవలం విమర్శల నుండి తప్పించుకోవడానికే జగన్ ఇలాంటి భక్తి ముసుగు వేసుకుంటున్నారని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. అయితే, వైసీపీ శ్రేణులు మాత్రం జగన్ ఎప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తారని, ఇది కేవలం నమ్మకానికి సంబంధించిన విషయమని వాదిస్తున్నారు.మొత్తానికి, వైఎస్ జగన్ పులివెందుల పర్యటన ఆయన రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా కనిపిస్తోంది. సంక్షోభ సమయాల్లో దైవ దర్శనం, ప్రజల చెంతకు చేరడం అనే పాత వ్యూహాన్ని ఆయన మళ్ళీ అమలు చేస్తున్నారు. ఈ పర్యటన వల్ల వైసీపీపై ఉన్న ప్రతికూలత తగ్గుతుందా లేదా అనేది భవిష్యత్తులో తేలనుంది.

## నాయకత్వ లోపం కాదు.. సలహాల విషం

విజయవాడ, ఫిబ్రవరి 26, లక్ష్యం న్యూస్:
ఒకప్పుడు జనంలోకి వెళ్లినప్పుడు జగన్ మోహన్ రెడ్డి ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడేవారు. పాదయాత్ర సమయంలో లక్షలాది మంది ముందు పేపర్ చూడకుండా గంటల తరబడి ప్రసంగించిన సందర్భాలు ఉన్నాయి. అప్పట్లో ఆయన మాటల్లో ఒక స్పష్టత, వేగం ఉండేవి. కానీ ఇప్పుడు సీన్ పూర్తిగా మారింది. చివరకు అందరికీ నమస్కారం అనాలన్నా లేదా లోకేష్ క్రికెట్ మ్యాచ్ చూడటం వంటి చిన్న విషయాలపై విమర్శలు చేయాలన్నా స్క్రిప్ట్ వైపు చూడాల్సి రావడం వెనుక ఏదో పెద్ద కుట్ర ఉందనే అనుమానం పార్టీ వీరాభిమానుల్లో మొదలైందిజగన్ రెడ్డికి ఏమీ తెలియదనే భ్రమను ఆయనే నమ్మేలా చేయడంలో సజ్జల రామకృష్ణారెడ్డి అండ్ టీమ్ సక్సెస్ అయిందనేది క్యాడర్ ప్రధాన ఆరోపణ. నువ్వు ఏదైనా తప్పు మాట్లాడితే పరువు పోతుంది.. ప్రత్యర్థులు ట్రోల్ చేస్తారు అని భయపెట్టి, ఆయనలోని సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలను చంపేశారని కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ అతి జాగ్రత్తే జగన్‌ను ఒక రీడింగ్ మెషిన్ గా మార్చేసింది. సొంతంగా ఆలోచించి మాట్లాడే శక్తి లేదనే ముద్ర పడేలా చేయడంలో సజ్జల క్యాంప్ వ్యూహం పక్కాగా అమలు జరుగుతోందనిపిస్తోందని వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో భగ్గుమంటున్నారు.రాజకీయాల్లో మాట తీరు చాలా ముఖ్యం. కానీ జగన్ రెడ్డి ప్రతి అక్షరాన్ని పేపర్ చూసి చదవడం వల్ల ఆయన సహజత్వం కోల్పోయారు. లోకేష్ కొలంబో వెళ్లడం వంటి అతి సామాన్యమైన అంశాలను కూడా చూసి చదవడం చూస్తుంటే.. అది జగన్ రెడ్డి వైఫల్యం కంటే, ఆయన చుట్టూ ఉన్న సలహాదారుల వైఫల్యమే అనిపిస్తుంది. నాయకుడిని ఒక రబ్బర్ స్టాంప్‌లా మార్చి, తామే సర్వస్వం అన్నట్టుగా సజ్జల వ్యవహరించడం వల్ల పార్టీ ఇమేజ్ గ్రౌండ్ లెవల్‌లో దారుణంగా పడిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే కరడుగట్టిన కార్యకర్తలు సైతం ఈ మార్పును జీర్ణించుకోలేకపోతున్నారు. జగన్ రెడ్డికి తెలియకుండానే ఆయనను ఒక బందీగా మార్చేశారని, ప్రతి చిన్న విషయానికి సలహాదారులపై ఆధారపడేలా చేయడం వెనుక లోతైన రాజకీయ కుట్ర దాగి ఉందనే చర్చ సాగుతోంది. జగన్ రెడ్డి ఇమేజ్‌ను టార్నిష్ చేసి, ఆయనను జనానికి దూరం చేయడమే సజ్జల అంతిమ లక్ష్యమా అనే ప్రశ్నలు ఇప్పుడు వైసీపీ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తున్నాయినిజానికి జగన్ రెడ్డికి ఉన్న వాగ్ధాటి గురించి అందరికీ తెలుసు. కానీ అధికారంలోకి వచ్చాక ఆయన చుట్టూ చేరిన కోటరీ ఆయనను ఒక చదువరీ గా మార్చేసింది. ప్రజల కళ్ళలోకి చూసి మాట్లాడాల్సిన నాయకుడు, పేపర్ల వైపు చూస్తూ మాట్లాడటం వల్ల ఓటర్లతో కనెక్ట్ తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, జగన్ రెడ్డి తన స్వయం ప్రతిపత్తిని కోల్పోయి, కేవలం సలహాదారుల చేతిలో కీలుబొమ్మగా మిగిలిపోతారనే ఆందోళన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO